తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

బుధవారం నవంబర్ 19 2025 | సంపుటి :03 | సంచిక :139 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## నాడు చైనాకు అడ్డంగా 118 మేరు పర్వతాలు..

- చైనా చేసిన వెన్నుపోటు యుద్ధంలో మరణించిన భారతీయ సైనికుల కోసం ఆమె గుండెలోతుల్లో నుంచి పాడిన పాట అది.
- వాస్తవానికి ఆ సమయానికి యుద్ధంలో ఏ సైనికుల కోసం ఆమె పాడిందో.. వారిలోని కొందరి వీరగాథలు బాహ్య ప్రపంచానికి తెలియకుండానే 16,000 అడుగుల ఎత్తున మంచు కింద సమాధి అయి మౌనంగా ఉన్నాయి.



అది 1963 జనవరి 27.. దిల్లీలోని నేషనల్ స్టేడియంలో 'ఏ మేరీ వతన్‌కే లోగో' అంటూ లతా మంగేష్కర్ ఆర్ద్రత నిండిన స్వరంతో.. పాడిన పాట విని అక్కడ ఉన్న ప్రతీఒక్కరి కళ్లు చెమర్చాయి. యుద్ధం ముగిసిన తర్వాత 1963లో లద్ధాఖ్‌లోని స్థానిక గొర్రెల కాపరి రజాంగ్ లా వద్ద యుద్ధ క్షేత్రానికి వెళ్లాడు. అక్కడి దృశ్యాలు చూసి అతడి రోమాలు నిక్కబొడుచుకొన్నాయి. మంచులో కూరుకుపోయిన దాదాపు 100 మందికి పైగా భారత జవాన్ల మృతదేహాలు.. వారి చేతుల్లో తుపాకులు, కత్తులు.

-పేజి 2లో ▶

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!



అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతిచెందాడు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విధించిన డెడ్‌లైన్ కంటే ముందే హిడ్మా ను ఎన్‌కౌంటర్ చేశారు. నవంబరు 30లోపు హిడ్మా ఆటకట్టించాలని భద్రతా బలగాలను అమిత్‌షా ఆదేశించినట్లు సమాచారం.

-పేజి 2లో ▶

## పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

- రంగు మారిన, తేమ పత్తిని కొనాలని అభ్యర్థన
- కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల స్పందన
- ఎల్1, ఎల్2, ఎల్3 మిల్లులు ఒకేసారి ప్రారంభించాలని విజ్ఞప్తి
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభం: మంత్రి
- వ్యవసాయ సహాయకులు స్లాట్ బుకింగ్‌కు సహకరించాలి



2లో

# హిడ్మా మృతి, 28 మంది అరెస్టు







- అల్లూరి జిల్లా అడవుల్లో ఎదురుకాల్పులు
- మృతుల్లో అగ్రనేత హిడ్మా, సతీమణి
- మరో ఐదుగురు మావోయిస్టుల పలాయనం
- విజయవాడ ఆటోనగర్‌లో కీలక తనిఖీలు
- 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు సహా అరెస్టు
- కేంద్ర కమిటీ కమాండర్ జ్యోతి చిక్కారు
- మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ డైరీ ఆధారంగా ఆపరేషన్
- ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ కు చెందిన మావోయిస్టులుగా గుర్తింపు

**అమరావతి ప్రతినిధి, నవంబర్ 18 (సదా మీకోసం) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అడవుల్లో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హిడ్మా మృతి చెందారు. లోతట్టు అటవీ ప్రాంతాల్లో మావోయిస్ట్ నేతలు షెల్టర్ తీసుకున్నారనే విశ్వసనీయ సమాచారంతో, భద్రతా బలగాలు పెద్ద ఎత్తున చేరుకుని కాల్పులు జరిపాయి. ఎక్స్ చేంజ్ ఆఫ్ ఫైర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఉదయం 6 గంటల నుంచి 7 గంటల సమయంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారని, వారిలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఉన్నారని స్పష్టం చేశారు.

**కీలక విషయాలు వెల్లడి**


మారేడుమిల్లి అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేష్ చంద్రా లడ్డా వివరాలు వెల్లడిస్తూ, తెల్లవారుజామున 5 నుంచి 6 గంటల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని తెలిపారు. మృతుల్లో మావోయిస్టుల కీలక నేత హిడ్మా, అతని సతీమణి, మరొక నలుగురు మావోయిస్టులు ఉన్నారని తెలిపారు. మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించుకున్నారని చెప్పారు. మృతి చెందిన మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని గుర్తించామని, మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**విజయవాడలో 28 మంది అరెస్టు**

మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ, విజయవాడ నగర శివారు కానూరు కొత్త ఆటోనగర్‌లో మావోయిస్టుల కలకలం రేగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నట్లు సమాచారంతో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగాయి. కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో మొత్తం 28 మంది మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం.

-పేజి 2లో ▶

## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోంది:



దిల్లీ: పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం పేరు మార్చి చేపడుతోందని, ఆ ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకించామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రితో భేటీ అనంతరం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు.

2లో

## ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

- కొనుగోళ్లలో 30% పెరుగుదల, రూ. 560 కోట్లు చెల్లింపు
- దేశంలో తొలిసారి 24 గంటల్లో నగదు బదిలీ
- వాట్సాప్ ద్వారా అమ్మకపు షెడ్యూల్
- ఈ సీజన్‌లో 51 లక్షల టన్నుల లక్ష్యం
- తుఫాన్ ముందస్తు చర్యగా టార్పాలిన్లు



2లో

## రాహుల్ సిప్లిగంజ్ వివాహం.. సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన సింగర్



హైదరాబాద్: గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ అతి త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నాడు. కాబోయే భార్య హరిణ్యతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం సాయంత్రం మీట్ అయ్యారు. తమ వివాహానికి ఆహ్వానిస్తూ పెళ్లి శుభలేఖను అందించారు. రాహుల్-హరిణ్యల వివాహం ఈ నెల 27న జరగనుంది. వీరిద్దరికీ ఆగస్టులో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. తెదేపా నేత, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె హరిణ్యా రెడ్డి .ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే.

## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

- ఢిల్లీకి వెళ్లి పత్తి సమస్యలు ప్రధానికి తెలిపాలి
- లేదంటే సిఎం ఇంటిముందే పత్తిపోసి ధర్నా చేస్తా
- వరంగల్ ఎనుమాముల మార్కెట్ సందర్శించిన హరీష్ రావు



2లో


## తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం

తిరుమల: తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక తీర్మానం చేశారు. పరకామణి చోరీ ఘటనపై మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లోక్ అదాలత్‌లో రాజీ వెనుక కుట్రదారులను తేల్చేలా విచారణ జరపాలని తీర్మానం చేశారు. గతంలో నమోదైన కేసు పరిధి పరిమితంగా ఉండటంతోపాటు, ఇటీవల కాలంలోనూ మరికొన్ని చోరీ ఘటనల దృష్ట్యా మరో కేసు నమోదు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు తిరుమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తీర్మానించారు.



2లో

## ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్.. తప్పిన పెను ప్రమాదం







**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్:18**

అప్పుడప్పుడే తెల్లవారుతుంది. ఆ కుటుంబంలోని ఇంకొంత మంది ఇంకా గాఢనిద్రలోనే ఉన్నారు. ఇంతలోనే భారీ కేకలతో అరుపులు. హఠాత్తుగా నిద్రలోంచి లేచి చూసేసరికి ఇల్లు మొత్తం మంటలు.. సంగారెడ్డి జిల్లా, ఝరాసంగం మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది ఈ ఘటన. గ్రామానికి చెందిన ఉబ్ది మల్లమ్మ భర్త రమేష్ బెడ బుడగ జంగం అనే ఇంట్లో అకస్మాత్తుగా సిలిండర్ పేలడంతో ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లమ్మ ఎప్పటి లాగే ఇంట్లో అందరికన్నా ముందు నిద్రలేచి రోజూ వారీలా గ్యాస్ స్టవ్ వెలిగించే క్రమంలో ఒక్కసారిగా గ్యాస్ లీకవడంతో మంటలు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు సంభవించింది. మిగత వారు నిద్రలో నుంచి తేరుకుని చుట్టు చుట్టు పక్కల వారు మంటలను అదుపు చెదమన్న మంటలు అదుపు కాకపోవడంతో ఫైర్ స్టేషన్ కు, పోలీస్(100) కు ఫోన్ చేయడంతో వెంటనె అధికారులు స్పందించి మంటలను అర్పడం జరిగింది ప్రమాదం జరిగినప్పుడు మల్లమ్మ కుమారుడు (4)ఇంట్లో ఉన్నారు వారికీ ఏ ప్రమాదము జరగనందున స్థానికులు ఊపిరి పీల్చుకుని



పెద్ద ప్రమాదం తప్పింది స్థానికులు అన్నారు మంటలు చెలరేగడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది పలువురు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆరుపారు వారికి రెండు మూడు లక్షల అంచనాతో ఆస్తి నష్టం జరిగిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసారు వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వితంతు మహిళకు ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు ,

## నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు



2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 19 2025

# సంపాదకీయం

## ఎర్రకోట ఘటన దేశానికి ఓ హెచ్చరిక

ఈ నెల 10న ఢిల్లీలోని ఎర్రకోట ప్రాంతంలో జరిగిన భయంకరమైన పేలుడుతో మన దేశం సహా, ఉగ్రవాదుల చర్యలతో సతమతమవుతున్న అన్ని దేశాలూ ఉలిక్కిపడ్డాయి. కొందరి పాశవిక ఆలోచనలతో కూడిన ప్రవర్తన వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతాయి. ఈ ఘటనపై ప్రభుత్వం సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేయించి, దీన్ని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్‌ఐఏ)కు అప్పగించింది. పేలుడు ఘటనకు కారణమైన కారు ఉమర్%-%ఉన్%-%నబీ అనే డాక్టర్‌దని, ఆయన కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాకు చెందినవాడని ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో ఎర్రకోటను మరొక డాక్టర్ ముజమ్మిల్ గనై సందర్శించాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. అయితే, ఘటనకు ముందే (అక్టోబర్ 30న) ఉగ్రవాద అనుమానితుడిగా పేర్కొంటూ ముజమ్మిల్‌ను కశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరి ఫొటోలు దర్యాప్తు సంస్థలకు చిక్కాయి. ఈ ఇద్దరు డాక్టర్లు పుల్వామాకు చెందినవారే. వీరు అల్%-%ఫలాహ్ యూనివర్సిటీ (హర్యానా)లో పనిచేస్తున్నారు. ముజమ్మిల్, అతని సోదరుడు కొన్నేళ్ల క్రితం టర్కీని సందర్శించినట్లుగా ఆధారాలు ఉన్నాయి. పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ టెర్రరిస్టు సంస్థతో వీరికి ఒక హ్యాండ్లర్ ద్వారా సంబంధాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది.

వీళ్ళిద్దరూ అల్%-%ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్నంత మాత్రాన మొత్తం యూనివర్సిటీ వారందరినీ అనుమానితుల జాబితాలో చేర్చడం తప్పు. ఉగ్రవాదుల ముఖ్యోద్దేశ్యం కూడా అదే. ఏదోవిధంగా మతోన్మాదాన్ని రెండు వర్గాల మధ్య రగిల్చి, ఆ వర్గాలను వీడదీసి, తమ పబ్బం గడుపుకుందామనే. అది సాగనీయకుండా చేయటమే ప్రభుత్వాలు, పాలకులు, ప్రతిపక్షాలు, ప్రజల కర్తవ్యం. రాజకీయాలు ప్రవేశించనంత వరకూ మతానికి సంబంధించిన గొడవలు అడపాదడపా జరుగుతాయి కానీ %-% మూకుమ్మడిగా చంపుకోవటాలూ, గృహ దహనాలూ, పెచ్చరిల్లిన వైషమ్యాలు... వంటివన్నీ కొంతమంది స్వలాభం కోసం రాజకీయాల్లోకి ప్రవేశించడం వల్లనే ఇవి జరుగుతున్నాయి. సమాజంలో వర్గాలు ఏర్పడినప్పుడే అణచటానికి వీలులేని విధంగా గొడవలు విస్తరిస్తాయి. ఈ దాడి మరింత వికృతరూపం దాల్చకుండా ఉండడానికి ఒక ప్రధాన కారణం డా. జీవీ సందీప్ చక్రవర్తి. ఈయన 2014 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన సమయస్ఫూర్తితో అత్యంత చాకచక్యంగా వ్యవహరించారని కథనాలు వస్తున్నాయి. కొంతమంది పోస్టర్లు మాత్రమే చూస్తారు. సందీప్ చక్రవర్తి లాంటి పోలీసు అధికారులు ఆ పోస్టర్ వెనకాల 'ప్లాన్' కూడా కనిపెడతారు. కశ్మీర్ లోని నవ్‌గాంలో జైషే మహ్మద్ పోస్టర్లు చూసిన వెంటనే సందీప్ ఎంక్వైరీ చేయించారు. దాంతో 2,900 కిలోల ఐఈడీ, స్లీపర్ సెల్స్%-%నెట్‌వర్క్, ఇండియా మొత్తాన్ని కబళించే ఎత్తుగడలు బయటపడ్డాయి. 'అది కేవలం పోస్టర్' అని సందీప్ తీసిపారేసినట్లయితే ఈపాటికి దేశమంతటా ఎన్నో పేలుళ్లు సంభవించేవి. ఈ ఆఫీసర్ ఇప్పటికే ఆరు గాలంట్రీ అవార్డులు పొందారు. సందీప్ తెలుగువాడు కావటం మనందరికీ గర్వకారణం.

పూర్తి విచారణ తర్వాతే మిగిలిన చాలా అంశాలు వెలుగులోకి వస్తాయి. పేలుడులో చనిపోయిన డాక్టర్‌కు దేశంలో చాలా మందితో లింకులు ఉన్నాయని, వీరంతా 'టెర్రర్ స్ట్రయిక్స్' చేయటానికి ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే అదృష్టవశాత్తూ ఈ కుట్రభగ్నమైందని తెలుస్తోంది. అందుకే భారత ప్రభుత్వం, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, తదితర సంస్థలు ఘటనకు సంబంధించి లోతైన దర్యాప్తును చేపట్టాయి. వార్తా సంస్థలు, ప్రతిపక్షాలు కూడా ఆచితూచి వ్యవహరిస్తేనే నిజానిజాలు శీఘ్రగతిన బయటకు వస్తాయి. లేకపోతే 'నిప్పొకచోట, నీళ్ళు మరో చోట' అన్నరీతిలో అనేక అవరోధాలు కల్పించినవారవుతారు. వ్యవస్థీకృత నేరాలు తరచూ జరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్న మాట నిజం. అమెరికాలోని అధికార ప్రతినిధి%-% ఈ సందర్భంగా 'భారత్‌లోని దర్యాప్తు సంస్థలు క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తుండటం గమనార్హం' అని మీడియాకు చెప్పటం ఒక విధంగా ఉగ్రవాదుల చర్యలను పరోక్షంగా ఖండించినట్లే. భారతదేశ విదేశాంగమంత్రి జైశంకర్‌తో ఆ దేశపు డిఫెన్స్ సెక్రెటరీ మాట్లాడి, వివరాలు తెలుసుకోవటం కూడా ప్రస్తుత పరిస్థితుల్లో ఆసక్తిదాయకంగానే కనపడుతోంది.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ కౌంటర్ టెర్రరిజం చర్యలు ప్రత్యేకంగా సత్ఫలితాలు ఇస్తున్నాయి.

నిజానికి ఉగ్రవాదుల చర్యలు అనేక దేశాలను వణికిస్తున్నాయి. మన చట్టాలను పటిష్ఠరీతిలో అమలుచేయటంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థలను బలోపేతం చేసి, ఉగ్రవాద చర్యలకు కేంద్రం చాలావరకు చెక్ పెట్టిన మాట వాస్తవం. ఇలాంటి ఘటనలు జరగడానికి అవకాశం ఉన్న రాష్ట్రాలను ముందుగానే కేంద్రం హెచ్చరించి ముందు జాగ్రత్త చర్యలను తీసుకొనే విధంగా వాటిని సంసిద్ధపరచడం ద్వారా కూడా చాలావరకు సమస్యలు సమసిపోయాయి. సంసిద్ధంగా పోలీసు వ్యవస్థలూ, ఎన్‌ఐఏ లాంటి విభాగాల వల్ల ఎన్నో ఘటనలు ఆదిలోనే అంతమవుతున్నాయి. అయితే ఎర్రకోట పేలుడు లాంటి ఘటన దేశంలో ఎక్కడైనా జరిగితే... దేశంలో ఆందోళనలతో పాటు, విపక్ష నేతలు, మీడియా కూడా కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాలనూ తప్పుబట్టడానికి అప్పుడప్పుడూ ప్రయత్నం చేస్తుంటాయి. అది సరికాదని అందరూ గమనించి, ప్రభుత్వాలకు తగు సహకారం అందిస్తేనే కౌంటర్ టెర్రరిజం చర్యలు ఫలవంతమవుతాయి. ఈ ఘటన అనంతరం దేశంలో నలుమూలలా అనేక అరెస్టులు జరిగాయి. ఆయుధాలతో పాటు, పేలుడు పదార్థాలనూ వెలికితీయటం వల్ల ఎలాంటి అనర్థాలూ జరగలేదు. అందుకే దేశరక్షణకు అప్రమత్తతతో పాటు అందరి సహకారం అవసరం.

## వైసీపీ నేతల భూకబ్జాపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

**ప్రధాన ఫిర్యాదులు**

కర్నూలు జిల్లా (కల్లూరు): పునులూరు గ్రామానికి చెందిన అయ్యస్వామి.. వైసీపీ పాలనలో స్థానిక నాయకులు తమ భూమిని అక్రమంగా ఆక్రమించి, పంటలను ధ్వంసం చేసి, దాడులు జరిపి తప్పుడు కేసులు పెట్టారని ఫిర్యాదు చేశారు. రికార్డులు మార్చి భూమిని పూర్తిగా ఆక్రమించారని, 2024 నవంబర్‌లో మరోసారి కుటుంబ సభ్యులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టారని, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు.

కర్నూలు జిల్లా (వెల్దుర్తి): కోసానపల్లి గ్రామానికి చెందిన వెంకటరాము.. తమ వంశపారంపర్య భూమిని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఆమె మామ కంగాటి వెంకటరెడ్డి కలిసి మోసపూరిత అగ్రిమెంట్‌తో బలవంతంగా సంతకం చేయించి, అక్రమంగా స్వాధీనం చేసుకొని సాగు చేస్తున్నారని, వారికి పాస్‌బుక్ లేదా ప్రభుత్వ రికార్డు ఏదీ లేదని విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లా (బొల్లాపల్లి): చక్రాయపాలెం గ్రామానికి చెందిన చంద్ర నాయక్.. గత వైసీపీ ప్రభుత్వంలో తమ పొలం చుట్టూ ఉన్న దారిని ఆపేశారని, అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తెలిపారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా (జలదంకి): గట్టుపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్.. తన తండ్రి ఆధార్‌కు భూ రికార్డులలోని పొరపాటు వల్ల 5.35 ఎకరాల భూమి తప్పుగా లింక్ కావడంతో వాహనమిత్ర సహా ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందడం లేదని, భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పథకాలు అందజేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మరికొన్ని సమస్యలు: డి. పట్టా భూములను ఆక్రమించడం, రికార్డుల్లో మార్పులు చేసి భూములు నమోదు చేసుకోవడం, ఎండోమెంట్ భూమిగా చూపించడం వల్ల రిజిస్ట్రేషన్ నిలిచిపోవడం, కుటుంబ సభ్యుల మధ్య భూ వివాదాలను పెద్ద కుమారుడు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, స్థానిక తహసీల్దార్ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకోవడం వంటి సమస్యలపై కూడా ప్రజలు ఫిర్యాదు చేశారు.

దీనితో పాటు పలువురు పెన్షన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెజ్యూమ్‌లు, అనారోగ్య సమస్యలకు ఆర్థిక సహాయం కోసం అభ్యర్థనలు అందించారు. నేతలు అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పత్తి కొనుగోలు సమస్యలపై కేంద్రం సానుకూలం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల, మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్రం నిర్ణయం తీసుకొని, మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. దీంతో పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి.

అయితే, మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సీసీఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు ప్రధాన అంశాలపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. అవి- ఎల్1, ఎల్2, ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌ను అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తామని, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సాగు, కొనుగోలు వివరాలు:

రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ, ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులు, 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ. 56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు.

అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, కొంతమంది రైతులు మొదటి, రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్‌లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (వీఏఏ) చొరవ తీసుకొని రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## హిడ్మా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా డెడ్‌లైన్..!

మొదటి పేజీ తరువాయి

"2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలని అమిత్ షా గడువు విధించారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో నవంబర్ 30లోగా హిడ్మా పనిపట్టాలని భద్రతా బలగాలకు ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆ డెడ్‌లైన్ కన్నా ముందుగానే ఇరువర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో హిడ్మా మృతిచెందడం గమనార్హం. అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఆపరేషన్లను చూస్తుంటే.. మార్చి కంటే ముందుగానే నక్సలిజం తుడిచిపెట్టుకుపోతుందని అంచనావేశాయి.

గెరిల్లా దాడుల స్పెషలిస్ట్ హిడ్మా.. మకాం మారుస్తూ ఆంధ్రాలో చిక్కి..!

దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోదీ నిర్ణయించారని గతంలో అమిత్ షా పేర్కొన్న సంగతి తెలిసిందే. హింసను, ఆయుధాలను వదిలేసి వారు లొంగిపోవాలని లేకపోతే మావోయిస్టుల అంతానికి ఆల్- అవుట్ ఆపరేషన్ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మారేడుమిల్లి ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్లు చెప్పారు.

## ధాన్యం నగదు 24 గంటల్లోనే జమ

మొదటి పేజీ తరువాయి

పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 32,793 మంది రైతుల ఖాతాల్లో రూ. 560 కోట్ల 48 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. ఈ కొనుగోలు గత సంవత్సరంతో పోల్చితే 30% అదనంగా పెరిగిందని, నిజాయితీగా, పారదర్శకంగా కొనుగోళ్లు చేస్తున్నామని తెలిపారు.

**చెల్లింపులో రికార్డు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు, దేశంలోనే తొలిసారిగా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షలు 24 గంటల్లోనే చెల్లించడం జరిగిందని, కొన్ని ఉదాహరణల్లో 5, 6 గంటల్లోనే నగదు బదిలీ అయినట్లు తెలిపారు.

**సాంకేతికత, లాజిస్టిక్స్**

రైతులు ధాన్యం అమ్మకాలు షెడ్యూల్ చేసుకోవడానికి వాట్సాప్ (73373, 59375) సేవలను తొలిసారిగా కల్పించామని, గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. అల్పపీడన తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యగా 50 వేల టార్పాలిన్లను రైతు సహాయ కేంద్రాల్లో ఉచితంగా అందించామని చెప్పారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ ఎస్. ఢిల్లీ రావు పాల్గొన్నారు.

## నందిగామ వద్ద లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు

మొదటి పేజీ తరువాయి



నందిగామ: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై నందిగామ సమీపంలోని అనాసాగరం వద్ద మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొంది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. నందిగామ శివారు అనాసాగరం బైపాస్ వద్ద లారీని ట్రావెల్స్ బస్సు ఓవర్‌టేక్ చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతాలకు చెందిన ప్రయాణికులుగా గుర్తించారు. పోలీసులు వెంటనే ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులను నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడకు పంపించారు. బస్సు, లారీని క్రేన్‌తో తొలగించి జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.


## పత్తికి మద్దతు ధర ఇచ్చి కొనాలి

మొదటి పేజీ తరువాయి

పత్తి రైతుకు మద్దతు ధర ఇవ్వకపోతే తెల్ల బంగారాన్ని రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలస్ ముందు పోసి ఇంటిని ముట్టడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను హరీష్ రావు, బీఆర్ఎస్ నేతలు పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పత్తి కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరితో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. సీసీఐ తుగ్లక్ చర్యల వల్ల రైతులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు విధిలేక దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నిలువునా ముంచుతున్నాయని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి అరవైసార్లు ఢిల్లీకి వెళ్లారని.. మూటలు పంపుతున్నారు గానీ రైతుల సమస్యలు బడేబాయ్‌కు చెప్పరా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టారని.. మరి రైతులకు మద్దతు ధర ఇప్పించరా అంటూ నిలదీశారు. కపాస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలకంటే పంటపొలాల్లో దిష్టి బొమ్మలు నయమంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాల నుంచి పత్తి దిగుమతి చేసుకునేందుకు నిబంధనలు సడలించారని.. కానీ రైతులకు మాత్రం న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 406 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటుంటే సీఎం రేవంత్ రెడ్డి విజయోత్సవాలు జరుపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. కాగా.. హరీష్ రావుతో పాటు పత్తియార్డును బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్ రావు, మధుసూదనాచారి, చల్లా ధర్మారెడ్డి, మాలోత్ కవిత పరిశీలించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంట దాకా అన్నీ సమస్యలేనని ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సమయానికి ఎరువులందవు, కరెంటు సరిగ్గా రాదు, రైతుబంధు రాదు, రుణమాఫీ లేదు, బోనస్, పంటల బీమా ఊసేలేదని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లు, కార్పొరేట్లకు లాభం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మేలుకోకపోతే తెల్ల బంగారం పత్తిని తెచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందన్నారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించాక పత్తి రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. తెలంగాణలో 50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల, బీజేపీ తప్పుడు విధానాల వల్ల పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. సీసీఐ తుగ్లక్ వంటి పిచ్చి నిర్ణయాలు తీసుకొని రైతులను ఇబ్బందుల గురి చేస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లులన్నీ రెండు రోజులుగా మూతపడ్డాయి. పత్తి రైతులంతా అయోమయంలో ఉన్నారు. ఈరోజు రైతులకు పత్తిని అమ్ముకోవడానికి అవకాశం లేక అడ్డగోలుగా దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. పత్తికి మద్దతు ధర రూ. 8,100. కానీ, రూ.6 వేలకే రైతులు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. క్వింటాల్ మీద రూ.2000ల చొప్పున పత్తి రైతులు నష్టపోతున్నారు. మాటల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపించి, చేతల్లో నరకం చూపిస్తున్నాయని అన్నారు. వరదలు, తుఫాన్‌ల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతే తుగ్లక్ నిర్ణయాలతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదు. ఒకవైపు అకాల వర్షాలతో పంట దిగుబడి తగ్గిపోయింది. పంట చేనులన్నీ దెబ్బతిన్నాయి. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 8 నుంచి 12 శాతం తేమ విధానాన్ని సవరించి, కపాస్ యాప్ ని రద్దు చేయండి. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం వల్ల కపాస్ యాప్‌లో నమోదు చేయడం రైతులకు కష్టమైన పని. గత సంవత్సరం లాగానే 12 క్వింటాల పత్తి కొనాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కసారి కూడా నోరు విప్పరు. రైతుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడగరు. కేసీఆర్‌ని, బీఆర్ఎస్‌ని తిట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు మరో పని చాతకాదు. కాంగ్రెస్ ప్రశ్నించదు. బీజేపీ అడగదు అంటూ మండిపడ్డారు. రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా?. యూరియా బస్తాల కోసం రైతులను లైన్‌లో నిల్చోపెట్టినందుకు విజయోత్సవాలా?. ములుగు నియోజకవర్గంలో చింతకుంట, మంగపేట మండలాల నుంచి వచ్చిన రైతు వెంకటేశ్వర్లు, రైతు లక్ష్మయ్య మక్కలు అమ్మడానికి ఎనుమాముల మార్కెట్‌కి వచ్చారు. క్వింటల్ మక్కలు రూ.1800 కు రైతులు అమ్ముతున్నారు, రూ.2400 మక్కకు మద్దతు ధర. మక్క రైతులు ఒక క్వింటాలకు రూ.570 నష్టపోతున్నారు. ఎవరికైనా మక్క రైతులకు పైసలు విడుదల చేశారా అని మార్క్ ఫెడ్ అధికారులను అడిగితే.. రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా విడుదల చేయలేదని సమాధానం ఇచ్చారు. పోయిన యాసంగిలో రైతులకు రావలసిన రూ.1,100 కోట్ల బోనస్‌ని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం కొన్న రైతులకు కూడా రూ.1,400 కోట్ల బకాయిలు పడ్డాయి. పంటల భీమా తెస్తామన్న కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు అయినా పంటల బీమాను రైతులకు అందించడంలో విఫలమైంది. పంటల బీమా ఉండి ఉంటే నష్టపోయిన పంటకు రైతులకు నష్టపరిహారాలు అందేది కదా. బోనస్ ఎగ్గొడివితి. రైతుబంధు రెండు పంటలకు ఎగబెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కరెంటు నుండి కాంట దాకా అన్నీ సమస్యలే. కరెంటు లోవోల్టేజ్ వల్ల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. రైతుబంధు రాదు. రుణమాఫీ జరగదు. బోనస్ ఎగ బెడతావు. పంటల బీమా లేదు. ఇంతే కదా రేవంత్ రెడ్డి. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన ఒక్క హామీ అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ ఢిల్లీకి పోయి ప్రధానమంత్రిని కలిసి నిబంధనలు ఎత్తివేసి పత్తికొనే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. వరంగల్ వరదల్లో 20 వేల ఇండ్లు మునిగిపోయాయి. సకాలంలో గేట్లు ఎత్తి ఉంటే వరంగల్ నగరం మునిగిపోయేది కాదు. మునిగిపోయిన ఇళ్లకు రూ. 15 వేలు ఇస్తామన్నారు. రెండు నెలలు అయింది ఒక రూపాయి ఇవ్వలేదు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## హిడ్మా మృతి, 28 మంది అరెస్టు

మొదటి పేజీ తరువాయి





మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డెయిరీలో వీరి సమాచారం లభించడంతో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

కీలక నేతలు అరెస్టు

పోలీసులకు చిక్కిన 28 మందిలో మావోయిస్ట్ పార్టీకి చెందిన కీలక సభ్యులు ఉన్నట్లు స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) అధికారులు గుర్తించారు. వారిలో, ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జికి రక్షణగా ఉన్న తొమ్మిది మంది సుశిక్షితులైన కమాండోలు, దేవ్ జికి రక్షణ దళం కమాండర్ జ్యోతి సైతం ఉన్నారని అధికారులు వెల్లడించారు. మిగతా 19 మంది, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాకు రక్షణగా ఉన్న ప్లటూన్ సభ్యులని ఎస్ఐబీ అధికారులు తెలిపారు.

వీరంతా ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మావోయిస్టు పార్టీ వారని, వారికి గోండు భాష, కొంతమందికి కొద్దిగా హిందీ తెలుసునని అధికారులు వివరించారు. గోండు భాషతో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ లలో మాట్లాడే భాష తెలిసి వారితో తెలుగులోకి అనువదించే వారి కోసం పోలీస్ అధికారులు అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు.

# త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

- కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు
- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు.మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు.

### డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు

మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది.

### ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం

సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని,భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్‌లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

### దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ

కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు.300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్‌లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్

మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు.

### యువతకు ఉపాధి - జిల్లాకు అభివృద్ధి

వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు,యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య%–%పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు..

## ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు నమస్కారం??

- ప్రభుత్వ భూములో నిరుపేదలు నిర్మించుకున్న ఇల్లు దుర్మార్గంగా తొలగించటం అమానుష




అశ్వరావుపేట లో గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వ భూమిలో నిరుపేదలు నివాసం ఉంటున్నారు కానీ నిన్న ప్రభుత్వ అధికారుల పోలీసులు సహాయంతో నిర్మాణాలను కూల్చి వేయడం జరిగింది. ఏ ప్రభుత్వం అయినా కూడు, గుడ్డ,నీడ, అని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేటప్పుడు ప్రజల కు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేయుటకు ప్రభుత్వ స్థలాలు తీసుకుంటామని చెప్పేసి కూల్చి వేయడం బాధాకరం. ఆ ప్రజల యొక్క మనోవేదన ఎలా ఉంటుందో ఆ ప్రజలకే తెలుసు కానీ ఇక్కడ ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు పేదలు, నిరుపేదలు, కడు పేదలు అనే మీ రికార్డు లో ప్రభుత్వ అధికారుల దగ్గర ఉంటుంది.కానీ పెరుగుతున్న జనాభా ప్రకారం నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి.ప్రభుత్వాలు ప్రజలకు ఏం మేలు చేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కూల్చివేయబడినటువంటి స్థలాలలో నిరుపేదలైతే ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి పరోక్షంగా నివాసాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది.నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు అంకుల్ వెంకటేశ్వరరావు, మామిడిపల్లి వెంకటేశ్వరరావు, యువ నాయకులు బొడ్డుపాటి ఉదయ్ కుమార్.

## ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి...

- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి
- తీర్మాణించిన మేడ్చల్ జిల్లా కమిటీ..



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వవాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని వివిపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్ యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కులసంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

### ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి

తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సర్దార్ పటేల్ నగర్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా చౌదరి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ స్క్రీనింగ్ శిబిరంలో సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. సుమారుగా పదిమందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించి, క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి తెలియజేశారు. గత నెల17వ తారీఖున జరిగిన క్యాంపులో 300 మంది సుమారుగా టెస్ట్ చేయించుకుంటే దానిలో పదిమందికి క్యాన్సర్ లక్షణాలున్నట్లు నిర్ధారించడం జరిగిందనీ మన తినే తిండివల్ల పీల్చే గాలి వల్ల క్యాన్సర్ వచ్చిన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గమనించి రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ డా. ప్రవళిక, జ్యోతి, మన్విత, అరవింద్, లక్ష్మణ్,లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు, త్రినాథ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలను రద్దు చేశాం...

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్టంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులుగా రద్దు చేసినట్లు డాక్టర్ సత్యం శ్రీరంగం వెల్లడించారు. త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు జరిగాయన్నారు. క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (టి ఎఫ్ ఐ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్టంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.

## జనసేన పార్టీని నియోజకవర్గ స్థాయిలో విస్తృతపరచాలి...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
రానున్న గ్రేటర్ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పార్టీని విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసైనికులకు, వీర మహిళలకు జనసేన పార్టీ అధిష్టానం సూచించింది.
రాష్ట్ర నాయకులు హైదరాబాద్ కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాదారం రాజలింగం, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు పాల్గొనడం విశేషం.
ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమైనవని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో పార్టీ బలోపేతం స్థానిక సమస్యలలో వున పరిస్థితులను విశ్లేషించాలి అన్నారు. ఇంటింటికి ప్రచారం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి చేరవేయాలని సూచించారు. యువత,వీర మహిళలు, కాలనీవాసులందరికీ చేరువయ్యేలా సమాజ సేవా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి వచ్చిన సూచనల మేరకు, రానున్న రోజుల్లో ప్రత్యేకమైన శిక్షణ తరగతులు, కోర్ కమిటీ మీటింగ్స్, బూత్ స్థాయి సమీకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేసి, గ్రేటర్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో వీర మహిళ ఛైర్మన్ కావ్య, జనరల్ సెక్రటరీ దామోదర్ రెడ్డి, కుకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్, గ్రేటర్ హైదరాబాద్ లోని వివిధ నియోజకవర్గ డివిజన్ కోఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రహీమున్నీస బేగం కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నవంబర్ 17 రోజున మక్కాలో ఉమ్రా యాత్ర ప్రయాణం సందర్భంగా జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో మరణించిన కూకట్పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పద్మావతి నగర్ కు చెందిన రహీమున్నీస బేగం కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అలాగే ప్రభుత్వం తరపున కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని రకాల సహాయం అందిస్తామని పార్టీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొయిజుద్దీన్, హుస్సేన్, జమీర్, నజీర్, సజ్జత్, అబ్దుల్లా, , మాధురి సాయి, శ్రీనివాస్ రెడ్డి, మస్తాన్ రెడ్డి ,రఫీ, ఇస్మాయిల్ , అడ్డు, సతీష్ రెడ్డి , సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరి మధ్యలో మద్యం దుకాణాలు నిర్వహించొద్దు



**మునుగోడు తెలుగు వెలుగు**
మునుగోడు మండల కేంద్రములో మద్యం దుకాణాలు ఊరి మధ్యలో నిర్వహించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి పలువురు గ్రామస్థులు తీసుకెళ్లారు..ప్రత్యేకంగా దృష్టి సారించి ఊరి మధ్యలో మద్యం దుకాణాలు నిర్వహించొద్దు అని ఎంఎల్ఏ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే..ఊరిలో ప్రస్తుతం నాలుగు మద్యం దుకాణాలు ఉన్నాయి.నల్లగొండ రోడ్డులో ఊరి మధ్యలోనే నడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం వినిపిస్తుంది..ఊరు మధ్యలో నడిపితే మహిళలు తిరగబడే అవకాశాలు ఉన్నట్లు వినిపిస్తుంది..గ్రామంలో ఎలాంటి మద్యం దుకాణాలు నడపకుండా ఊరి అవతల నడుపుకోవాలని గ్రామస్థులు, మహిళలు, దుకాణదారులకు,సంబంధిత అధికారులకు కోరుతున్నారు..లేకుండా ధర్నాలు నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు సమాచారం...

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి....







**– ఇందిరా నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సంక్షేమ సంఘాల నిర్వాహకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ సభ్యులను కృష్ణారావు ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్.గిరిసాగర్, ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం , కోశాదికారి ఎమ్.చక్రవర్తి లతోపాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన నూతనంగా ఎన్నికైన కమిటీ వారు బస్తీ సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని తాను కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ను, బాలనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# గజ్వేల్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్.

**గజ్వేల్ నవంబర్ 19, తెలుగు వెలుగు**
గజ్వేల్ పట్టణంలోని 1 కోటి 5 లక్షలతో న్యూ పత్తి మార్కెట్ గజ్వేల్ నందు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన, 3 కోట్లతో సమీకృత మార్కెట్ గజ్వేల్ నందు దుకాణ సముదాయాల నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి....
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ చంద్రకళ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ...గజ్వేల్ మార్కెట్ సంస్థకు ఆదాయం చేకూర్చడం కోసం దుకాణ నిర్మాణాలకు వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 3 కోట్లతో శాంక్షన్ ఇచ్చారు.మా ప్రభుత్వ వచ్చిన తరవాత ప్రజాపాలన ద్వారా ప్రజలకు మేలు



చెయ్యకనే ఆలోచకతో ఆరు గ్యారంటీలు ప్రజలకు అందజేయడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. మా ప్రభుత్వం రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులను అందజేశాం. దేశంలో ఎక్కడ లేనటువంటి దారిద్యారేకకు దిగువన ప్రజలకు 12వేల కోట్లతో సన్నబియ్యం అందజేసే కార్యక్రమం చేపట్టాం.ఇందిరమ్మ ఇళ్ల కోసం 10 సంవత్సరాల నుండి ఎదురుచూసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశా నిర్మాణంలో ఉన్నాయి. నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.సిద్దిపేట పట్టణంలో



ఇందిరమ్మ ఇల్లు పర్యవేక్షణ చేసినపుడు రాష్ట్రంలోనే రోల్ మెడల్ గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో చాలా వేగంగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేస్తున్నందుకు కలెక్టర్ మరియు సిబ్బందిని అభినందించారు.50 వేల పైగా ఉద్యోగాలు లను భర్తీ చేశాం. నీరు పేద ప్రజలకు విద్యనేర్పాలని యంగ్ ఇండియా స్కూల్ లను కట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.వైద్యం లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, సి ఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలకు మేలు చేస్తుంది. విద్య వైద్యం సంక్షేమంపైన ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు చేస్తుంది.మలిదశలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయబోతున్నాం. అసలైన లబ్ధిదారులకు ఇల్లు కట్టించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.సన్న బియ్యం బోనస్ కోసం రైతులు అందరూ ఎదురు చూస్తున్నారు. అతి త్వరలో రైతుల అకౌంట్లో బోనస్ నిధులు మంజూరు చేయబోతున్నాం.
ప్రజలు, అధికారులు, అందరూ సహకారంతో అన్ని సంక్షేమ పథకాలను అందించడం కోసం అదనపు నిధులు సైతం ముఖ్యమంత్రి తో మాట్లాడి శాంక్షన్ చేయిస్తానని తెలిపారు.ఏంఎల్ సి యాదవ రెడ్డి మాట్లాడుతూ...
గజ్వేల్ లో 2 బస్టాండ్ పనులు చివరి దశలో ఉన్నాయ్ వాటి పైన దృష్టి సారించి పూర్తి చెయ్యాలనీ, గజ్వేల్ రింగ్ రోడ్ భూ సేకరణతో కొంత నిర్మాణంలో జాప్యం జరిగిందని వాటికి సంబంధించిన భూ సేకరణ పూర్తి చేసి రింగ్ రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని, ఆయా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ లను పూర్తి చెయ్యాలని మంత్రిగారినీ విజ్ఞప్తి చేశారు
జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయనైనది.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి 02 రోజులు జైలు శిక్ష

**– మద్యం సేవించి వాహనాలు నడిపిన (3) ముగ్గురికి 30,000/- జరిమానా**
**– గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి**

**గజ్వేల్ నవంబర్ 19, తెలుగు వెలుగు**
గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 04 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (03) ముగ్గురికీ 30,000/- రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి




02 రోజుల జైలు శిక్ష, విధించారు రెండు రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు కోనేరు రమేష్ తండ్రి పెంటయ్య, ( 30 )గ్రామం అనాజీపూర్ మండలం రాయపోల్.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల భద్రత, సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత

**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అదిలాబాద్ బ్యూరో/ రామగుండం 18 నవంబర్ తెలుగు వెలుగు**



వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం లో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు.
రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా & ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, వాహనదారులు పాటించాల్సిన ముఖ్య సూచనలు:
అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారు
రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదు.
వాహనం లో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు.
ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధంతో ఎపిలోకి మావోలు

**– ముందస్తు సమాచారంతోనే కూంబింగ్**
**– అదే క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా హతం**
**– అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడి**

ఛత్తీస్‌ఘడ్‌లో నిర్బంధం, దాడులు పెరగడంతోనే మావోలు ఎపి వైపు వచ్చారని, అలా ఇక్కడ ఎన్‌కౌంటర్‌కు గురయ్యారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారని అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ వెల్లడించారు. ఛత్తీసగఢ్‌లో మావోయిస్టులపై పోలీసులు ఉక్కుపాదం మోపటం వల్ల ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అటవీ ప్రాంతానికి వారు చేరుకున్నారన్నారు. మావోయిస్టుల ఉద్యమాలకు ప్రజాదరణ లేదని పేర్కొన్నారు. జనజీవనస్రవంతిలోకి రావాలంటూ ఈ సందర్భంగా మావోయిస్టులకు ఆయన పిలుపు నిచ్చారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు. ఇప్పటికే మృతి చెందిన మావోయిస్టుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని చెప్పారు.మంగళవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల మధ్య ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్ వివరాలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్.. వివరించారు. మరో ఐదుగురు మావోయిస్టులు ఘటనా స్థలం నుంచి తప్పించు కున్నారన్నారు. వారి కోసం కూంబింగ్ కొనసాగుతోందని చెప్పారు. మరణించిన మావోయిస్టు అగ్రనేత హిడ్మా 28 హింసాత్మక సంఘటనల్లో పాల్గొన్నారని వివరించారు. అతడిపై అనేక రివార్డులు ఉన్నాయని గుర్తు చేశారు. హిడ్మా కదలికలపై గత మూడు వారాలు నుంచే సమాచారం ఉందన్నారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతోపాటు అతడి అనుచరులు మరణించారని విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి ధృవీకరించారు.

## ఐ సి యులో చికిత్స పొందుతున్న మనిషాని పరామర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



భూదేవి హిల్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న మనిషా అనే మహిళని అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు మీ ఇళ్ళు రోడ్డు మీదకి కట్టారు కావున మీరు ఇల్లు కట్టుకున్న ప్రదేశంలో నుంచి కొంత జరగాల్సి ఉంటుంది లేదంటే మేమే కూల్చేస్తాము అంటూ గత కొన్ని రోజులుగా రకరకాలుగా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అయితే నిన్న అతనికి ఉన్న మంది మార్బలంతో వెళ్లి మనిషా అనే మహిళ వారి ఇంటికి వెళ్లి మీ ఇంటికి కొంత భాగం వరకు కూలగొట్టడం జరుగుతుందని చెప్పి వాళ్ళ ఇంటికి హద్దులు అని మార్కింగ్ ఇవ్వడంతో ఆ సమయంలో భయాందోళనకు గురైన ఆ మహిళ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే విషయం తెలుసుకున్న ఆమె భర్త హుటాహుటిన జగద్గిరిగుట్ట లోని పద్మజ హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం ఐసీయూలో ( ICU) చికిత్స పొందుతున్నారు.
విషయం తెలుసుకున్న బీ.అర్.ఎస్ పార్టీ శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి మనీషాని వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దు అంటూ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు చట్టం తనపనీ తను చేసుకుంటూ వెళుతుంద నీ భరోసా ఇచ్చారు. మీ ఇల్లు కూలగొట్టాల్సిన అవసరం ఎవరికీ లేదు మీకు తప్పకుండా మేము మా బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఎర్రబెల్లి సతీష్ రావు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## పాత శివాలయంలో ఘనంగా కార్తీకమాస వేడుకలు....





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కార్తీక మాసం సందర్భంగా కూకట్పల్లి లోని శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో (పాత శివాలయం) శివపార్వతుల కళ్యాణం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తో సీనియర్ నాయకులు గుట్టిముక్కల వెంకటేశ్వరరావు కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం రేనోవేషన్ కమిటీ సభ్యులు టాకిల్ శ్రీనివాస రావు, మేకల సుదర్శన్, రాజు యాదవ్, రాము, శ్రీనివాస్, కృష్ణవేణి, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం: ఐటీడీఏ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**18.11.2025-మంగళవారం**



ఉమ్మడి ఖమ్మం ఐటీడీఏ భద్రాచలం ఆధ్వర్యంలో జరుగుతున్న జోనల్ స్థాయి క్రీడా పోటీలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసాని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర క్రీడా పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలసి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గిరిజన పిల్లలు ఎంతో ప్రతిభావంతులన్నారు పట్టుదల ఉంటే ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లగలరన్నారు ఈ క్రీడా పోటీలు మీరు మీ ప్రతిభను చూపించి మంచి అవకాశాలు కల్పించుకోవాలన్నారు అలాగే గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తోందని పాఠశాలలలో మౌలిక సదుపాయాలు క్రీడా సామగ్రి శిక్షణ వంటి విషయాలపై మరింత దృష్టి పెట్టనున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు అంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్,అచ్చురి, ఆటలో పాల్గొన్నరు ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహూల్ గారు,భద్రాచలం MLA డాక్టర్ తెలం వెంకట్రావు గారు,క్రీడా అధికారులు,పాఠశాల అధ్యాపకులు ఐటీడీఏ అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## బాధిత కుటుంబాలకు ప్రత్యామ్నాయం చూపించాలి

– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గోకినెపల్లిప్రభాకర్. ఢీమాండ్



అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో గత రెండు సంవత్సరాల నుంచి 200 కుటుంబాల వారు ఇండ్లు నిర్మాణం చేసుకొని నివసిస్తున్నారు ఇటువంటి వారిని ఎటువంటి హెచ్చరికలు లేకుండా నిన్న అర్ధరాత్రి జెసిబి లు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం కలిసి పేదలు నివసిస్తున్న ఇండ్లను ధ్వంసం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను ఇంతకాలం రెవిన్యూ యంత్రాంగం ఏమీ మాట్లాడకుండా ఉండి అకస్మాత్తుగా ఫోర్స్ ఉపయోగించి పేదల నివాసాల మీద దాడి చేసి ఇండ్లను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను ప్రభుత్వ అవసరాల పేరుతో పేదల నివసిస్తున్న అటువంటి ఇండ్లకు ప్రత్యామ్నాయంచూపించకుండాకూల్చివేయడాన్నిఖండిస్తున్నాను. వారికి ప్రత్యామ్నాయం చూపించాలనిప్రభుత్వాన్నిడీమాండ్ చేస్తున్నాను.
అబినందనలతో
**గోకినెపల్లిప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కమిటీ**
**18/11/2025**
**అశ్వరావుపేట**

# బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 18**

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి అనారోగ్యంతో సోమవారం రాత్రి కరీంనగర్ నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన నివాసంలో మృతి చెందడం జరిగింది.బండ సురేందర్ రెడ్డి అంతిమయాత్ర మంగళవారం నిర్వహించగా ఢిల్లీ నుండి విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహం పై ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాజన్ మాట్లాడుతూ బండ సురేందర్ రెడ్డి



రెండు దశాబ్ద కాలంగా పార్టీ నిర్మాణానికి సేవలు చేశారని కొనియాడారు .బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకై నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో హైదరాబాద్ నిర్వహించిన పార్టీ జాతీయ మహాసభలు విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. బండ సురేందర్ రెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ అంతిమయాత్రలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన



కార్యదర్శి దేవరాజన్ తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి ,జిల్లా పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .సుందర రామరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ వి ప్రసాద్, గొల్లపల్లి రాజు గౌడ్, బుచ్చిరెడ్డి ,అందె బీరన్న, అతికం రాజశేఖర్ గౌడ్, రాహుల్, అఖిమ్ నవీద్, సూర్య కిరణ్, రోహిత్ బద్రీనేత ,ప్రశాంత్, దయానంద్, గణేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు.

బండ సురేందర్ రెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, కోరుకంటి చందర్ ,సుద్దాల దేవయ్య, మాజీ ఎమ్మెల్సీ నాగదాసు లక్ష్మణరావు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, పలు వామపక్ష పార్టీ నాయకులు ,న్యాయవాదులు జర్నలిస్టు తదితరులు పెద్ద ఎత్తున బండ సురేందర్ రెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించారు.

# తిమ్మాపూర్ లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిలపక్షాల తో కలిసి తెలంగాణజాగృతి ధర్నా.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 18.**




తిమ్మాపూర్ నుండి పోరండ్ల గ్రామం వరకు గల రోడ్డు మూడు సంవత్సరాల క్రితమే సాంక్షన్ ఉన్నా కూడా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదనీ , తిమ్మాపూర్, పోరండ్ల గ్రామ ప్రజలు, బిజెపి, బి ఆర్ఎస్, బహుజన సమాజ్ పార్టీ,అఖిలపక్షాల నాయకులతో తెలంగాణ జాగృతి తిమ్మాపూర్ మండలం నాయకులు బుడిగే పరుశు రాం గౌడ్, దుర్శేటి లక్ష్మణ్, జిల్లా నాయకులు,జాగృతి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, జాగృతి యూత్ వింగ్ హెచ్ రాజు కుమార్, ఆటో యూనియన్ నాయకులు కొత్తూరి రఘు, కలిసి హైవే రోడ్డుపై ధర్నా చేయడం జరిగింది. పనులు వెంటనే ప్రారంభించాలని. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వ్యవస్థను ఎత్తి చూపడం జరిగింది.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతిజ్ఞ..

**– పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.. మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 18**





కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత నిర్మూలనకై ప్రతిజ్ఞ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. మంగళవారం పాత మున్సిపల్ ఆవరణలో మెప్మా ఆర్పీలు ఓబీలు సంఘ సభ్యులు పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సక్రమంగా వెళ్తున్నారా..? లేదా అని దానిపై పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. డ్రగ్స్ మత్తులో పడి బానిసలుగా మారుతున్నారని అలాంటి వారి వారి పట్ల అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. నేను డ్రగ్స్ కు దూరం దూరంగా ఉంటానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు సరఫరా చేసే వారి పట్ల సమాచారం తెలిసిన యెడల అధికారులు తెలియజేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామ్యం అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏ ఈ వికాస్, టిపిబిఓ దీపిక, సీనియర్ అసిస్టెంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అపూర్వలతో పాటు పలువురు పాల్గొన్నారు.


# జమ్మికుంటలో42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సదస్సును విజయవంతం చేయండి

**– జక్కే వీరస్వామిగౌడ్ బీసీ జెఏసి రాష్ట కన్వీనర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట**

జమ్మికుంట పట్టణం లోని ఇందిరా నగర్ దినేష్ కన్వెన్షన్ హాల్ లో 19వ తేది ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు హుజురాబాద్ నియోజకవర్గంలోని బీసీలు పార్టీలకు అతీతంగా తరలి రావాలని కోరుతున్నాం.

మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్య అధ్యక్షతన జరిగే ఈ సదస్సు కు రిటైర్డ్ ఐఏఎస్ టి.చిరంజీవులు కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళి మనోహర్ ఎస్ జీవన్ కుమార్‌లి హాజరై బీసీ రిజర్వేషన్ల పై దశ నిర్దేశం చేయనున్నారు. కావున హుజురాబాద్ నియోజక వర్గంలోని బీసీ కుల సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు ఉద్యోగస్తులు నిరుద్యోగులు విద్యార్థినివిద్యార్థులు మహిళలు బీసీ సమాజం పెద్ద సంఖ్యలో హాజరై సదస్సు విజయవంతం చేయాలని కోరుతున్నాం.తరతరాలుగా 78 ఏళ్లుగా బీసీ లను విద్య






ఉద్యోగ రాజకీయ రంగాల్లో అగ్రవర్ణ పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని ఈ మోసాలను గ్రామీణ ప్రాంతాల్లోని బీసీలకు తెలియాలనే ఉద్దేశంతోనే హుజురాబాద్ నియోజకవర్గ సదస్సు ఏర్పాటు చేసాం.బీసీ రిజర్వేషన్లు కోరుకునే వారందరు కూడా ఈ సదస్సుకు స్వచ్ఛందంగా కదలి వచ్చి వారి మద్దతు తెలియ జేయాలని ఇంకా ఎన్ని రోజులు అగ్రవర్ణ పార్టీల జెండాలు మోస్తారని ఇకనైనా సోయి తెచ్చుకొని మన ఓట్లు మనం వేసుకున్న రోజు రాజ్యాధికారం హస్తగతం అవుతుందని మనం ఒకరిని రిజర్వేషన్ అడుకుక్కునే దిశ నుండి వారికి ఇచ్చే దిశగా సోయి తెచ్చుకొని అడుగులు వేయాలని పార్టీలకు అతీతంగా బీసీలు ఒక్కటై రిజర్వేషన్లను అడ్డుకుంటున్న పార్టీల భరతం పట్టాలని కోరుతున్నాం.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధాని నరేంద్రమోడీని ఒప్పించి పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్పించిన తరువాతే స్థానిక ఎలక్షన్లు నిర్వహించాలి లేకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పక తప్పదు. కాంగ్రెస్ బీజేపీ బిఆర్ఎస్ పార్టీల డ్రామాలు బీసీలు సమాజం గమనినిస్తుంది. రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్న పార్టీలను బొంద పెట్టె రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొని ఈ సమావేశం విజయవంతం చేయాలని కోరుతున్నాం.

గమనిక:మధ్యాన్నం భోజన సౌకర్యం కలదు.

# ఫైర్ స్టేషన్ పై అవగాహన సదస్సు



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 18:** గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు పర్యవేక్షణలో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గోదావరిఖని లోని ఫైర్ స్టేషన్ ను తిలకించి ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదాలను ఎలా అరికట్టాలనేది విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ఫైర్ స్టేషన్ లోని వివిధ విభాగాలను ప్రత్యక్షంగా చూపించారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులుగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్స్ వాళ్ళ సహకారంతో విద్యార్థులు స్వయంగా పాల్గొనడం ద్వారా పూర్తి అంశాలు స్వయంగా అవగాహన పొందారు. ప్రమాదాలను ఎలా అరికట్టాలి, తదితర అంశాలను విద్యార్థి విద్యార్థినులు ఆసక్తికరంగా స్వయంగా వినడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు సమర్థవంతంగా పాల్గొన్నారు. విద్యార్థులకు మంచిభవిష్యత్తు అభివృద్ధికి అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.

# నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం

**– ప్రతి ఒక్కరు పోరాటం చేయాలి**
**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 18:** మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న “నషా ముక్త్ భారత్” కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని, యువత ను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యతగా పోరాటం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో



పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలని అన్నారు. యువతలో అవగాహన పెంచేందుకుగాను స్కూళ్లు, కాలేజీలలో ప్రత్యేకఅవగాహన కార్యక్రమాలను రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నిర్వహించడం, అదేవిదంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవడం, అదేవిదంగా మత్తుకు బానిసలుగా మారి సేవించే వారిని పట్టుకొని తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ కి నిర్వహించడం రిహాబ్లేటేషన్ సెంటర్లకు పంపించడం జరుగుతుందన్నారు. నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజల యువత సహకారం కీలకమని, డ్రగ్‌లను నిర్మూలన చర్యలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసులు మరింత కఠిన చర్యలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి వలలో టేక్మాల్ ఎస్ఐ..

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**



అందోలు నియోజకవర్గం టెక్మాల్ ఎస్ఐ రాజేష్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండగా దొరికిపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం టెక్మాల్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. ఎస్ఐ రాజేష్ ఓ కేసు విషయములో రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారుల నుండి తప్పించుకొని పారిపోవడానికి ప్రయత్నించిన ఎస్ఐ రాజేష్ చేజ్ చేసి టేక్మాల్ శివారులోని వ్యవసాయ పొలాల వద్ద ఆయనను పట్టుకున్న ఏసీబీ అధికారులు పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల భద్రత

**– సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత**
**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 18:** వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం లో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ, లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర



కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరం లేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను సీపీ విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారు. రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదని, వాహనంలో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

# అంగరంగ వైభవంగా జరిగిన మంథని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారికి అష్టోత్తర శత నామ (108) భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 18** దివ్య కార్తీక మాసం సందర్భంగా మహిమాన్విత దివ్య ధామం మంథని పట్టణంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారికి శివ కేశవులకు ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా కార్తీక బహుళ త్రయోదశి సోమవారం రోజున ఆ లక్ష్మీ నారాయణ స్వామి దివ్య క్షేత్రంలో ఒక బృహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమం అష్టోత్తర శతనామ(108) భజన కీర్తనలతో ఆ లక్ష్మీ నారాయణ స్వామి వారికి స్వరాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ దివ్య భగవత్ కార్యక్రమం ఊహించిన దానికంటే రెట్టింపు ఉత్సాహంతో జరిగింది ఈ సత్ భగవత్ కార్యక్రమం జై శ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ మరియు దాతలు ,భక్తులు, గాయనీ గాయకుల సహకారంతో ఆ లక్ష్మీ నారాయణ స్వామి వారికి అర్చనలుంఅష్టోత్తర శత నామ భజన కీర్తనలతో స్వరాభిషేక మహాయజ్ఞం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఉదయం 10:00 గం లకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభమైన స్వరాభిషేక మహాయజ్ఞం వాయిద్య సంగీత పరికరాల అర్చన .. ఓంకారం..గణపతి, గురు , సరస్వతీ ప్రార్థన అనంతరం పంచపది సంకీర్తనావలి (భజన) 108 కీర్తనలు 3 మంగళ నీరాజనాలతో అంగరంగ వైభవంగా రాత్రి 7:30 వరకు కొనసాగింది ఈ సత్ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మంథని, గోదావరిఖని,అడవి సోమనపల్లి, మంచిర్యాల జిల్లా తాండూరు,భూపాలపల్లి జిల్లా ,కాటారం,పోతుల్వాయి, చింతకాని,గుడాడుపల్లి ,మల్లారం ,తాడిచెర్ల బొప్పారం, మహదేవపూర్,వల్లెంకుంట....ఇలా వివిధ ప్రాంతాల భక్తులు గాయనీ గాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి వారి మాధుర్య గాత్రంతో కీర్తనలు ఆలపించి ఆ స్వామి వారిని కీర్తించి స్వరాభిషేక మహాయజ్ఞం చేయడం జరిగింది ఈ దివ్యమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి ఆ లక్ష్మీ నారాయణ స్వామి స్వామి కృపకు పాత్రులు కావడం జరిగింది ఈ కార్యక్రమం జై శ్రీరామ్ గాయక సమూహం తెలంగాణ సాహితీ వేదిక తెలంగాణ ప్రధాన నిర్వాహకులు శ్రీ పుల్లూరి నాగేశ్వర్ గారు ఇన్స్ట్రక్టర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కాటారం గారు ,శ్రీ కొత్త శ్రీనివాస్ గుప్తా గారు జై శ్రీరామ్ గాయక సమూహం సృష్టి కర్త మంథని, విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ప్రసాద్ శర్మ గారు, భక్తుల దాతలు పట్టన ప్రజల సహకారంతో ఈ సత్ భగవత్ కార్యక్రమం విజయవంతం కావడం జరిగింది అనంతరం 108 కీర్తనలు పాడిన భక్తులు గాయనీ గాయకులను ఆ లక్ష్మీ నారాయణ స్వామి సుందర చిత్ర పటం జ్ఞాపిక కండువాతో గాయనీ గాయకులను ,వాయిద్య కళాకారులను ఘనంగా జై శ్రీరామ్ గాయక సమూహ దాతలు భక్తులు నిర్వాహకులు సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఊహించిన దానికంటే రెట్టింపు ఉత్సాహంతో విజయవంతం కావడంతో చాలా ఆనందాన్ని చేకూర్చింది అని నిర్వాహకులు ,శ్రీ పుల్లూరి నాగేశ్వర్ గారు కాటారం, శ్రీ కొత్త శ్రీనివాస్ గుప్తా మంథని గారు దాతలు భక్తులు గాయనీ గాయకులు ఆనందం వ్యక్తం చేశారు భక్తి శ్రద్ధలతో జరిగిన సత్ ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ప్రసాద్ శర్మ గారు భక్తులకు ఆశ్శీర్వాదములు అందించారు గాయనీ గాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో లో పాల్గొని విజయవంతం చేసి ఆ లక్ష్మీ నారాయణ స్వామి వారి కృపకు పాత్రులు కావడం జరిగింది నిర్వాహకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు

# ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే లక్ష్యం

**– రామగుండం శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 18:** ప్రతి ఆడబిడ్డ కళ్ళలో సంతోషం చూడడమే ప్రజా సేవకునిగా అభివృద్ధికి వారధిగా ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉంటానని రామగుండం శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ చెందిన 433 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు రూ.4,33,50,228 విలువ గల చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందే విధంగా చేస్తున్నానన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గల్లీలో రోడ్లు, డ్రైనేజీ లైటింగ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళు_న్నామని, జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు కూడా సహకరించాలనీ కోరారు. రామగుండంలో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ తీసుకో వస్తున్నామని, అదేవిధంగా సింగరేణి రూ.25 కోట్లతో నిధులతో సింగర్ అనే క్వార్టర్స్ ఏరియాలో రూట్స్, డ్రైనేజి వేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి బుద్దుల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ఈ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం



**– ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్**


**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 18:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో ఆసుపత్రిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణం, వార్డుల ఆధునీకరణ, అత్యవసర సేవల విస్తరణ, పరిశుభ్రత%–%పర్యావరణ నిర్వహణ వంటి పలు అంశాలను అధికారులు సమీక్షించారు. అసుపత్రి మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ హర్ష ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోగుల కోసం అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సందర్శన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, సంబంధిత శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ మండలంలో అటవీ భూముల ఆక్రమణపై 8 ఎన్జీఓల సంయుక్త ఖండన

**తెలుగు వెలుగు కొల్లాపూర్:**
నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో అటవీ భూములను ఆక్రమించి, అక్రమంగా చెట్ల నరికివేతలు జరుగుతున్నాయని, దీనికి సంబంధించిన ఆధారాలను సేకరించామని 8 పర్యావరణ పరిరక్షణ ఎన్జీఓల సంయుక్త వేదిక తీవ్రంగా ఖండిస్తూ, పత్రికా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.

వివరాలు:
కొల్లాపూర్ మండలంలోని మల్లేశ్వరం గ్రామం, ములచింతలపల్లి గ్రామం, మరియు జిల్లావాయిపల్లి గ్రామం/వాయిలపాడుకుల గ్రామం పరిసర ప్రాంతాలలో అటవీ సంరక్షణ హక్కులు (– రెసిడెన్షియల్ ఆక్యుపెన్సీ ఇన్ ఫారెస్ట్ రైట్స్) పేరుతో అటవీ భూమి ఆక్రమణలు, అక్రమ చెట్ల నరికివేతలు, అవకతవకలు, అటవీ సిబ్బందిపై దాడులు మరియు బెదిరింపులు జరుగుతున్నట్లు ఎన్జీఓలు గట్టి ఆధారాలను సేకరించాయి. ఈ ఆక్రమణల వెనుక కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని, వారు డబ్బు కోసం అడవిని పాడుచేస్తున్నారని, అడవిని 'కులం' పేరుతో విభజించి అమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారని ఎన్జీఓలు ఆరోపించాయి. పర్యావరణానికి జరుగుతున్న ఈ విధ్వంసాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ విషయంపై పూర్తి వివరాలు, ఆధారాలను మీడియా, పర్యావరణ ప్రేమికులు మరియు ప్రజలందరికీ తెలియజేయడానికి ఈ 8 ఎన్జీఓలు సంయుక్తంగా ఒక ప్రెస్ మీట్‌కు ఆహ్వానిస్తున్నాయి.




**వివరాలు:**
తేదీ: బుధవారం, 19-11-2025
సమయం: ఉదయం 10:00 గంటలకు
వేదిక: ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం (ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్), కొల్లాపూర్

**8 ఎన్జీఓల సంయుక్త వేదిక:**
- ఓరిగళ్ళు వైల్డ్ లైఫ్ సొసైటీ (ఓల్స్),
- ఇండియన్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్ లైఫ్,
- నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్‌మెంటల్ డెవలప్‌మెంట్ సొసైటీ,
ప్రకృతి పర్యావరణ సంరక్షణ సమితి,
- కుంధి/గ్లోబల్ బయోడైవర్సిటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
- ఆర్గానిక్ ఫార్మింగ్ & ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్,
- సుందర్‌లాల్ బహుగుణ పర్యావరణ పరిరక్షణ సొసైటీ
- ఎన్విరాన్‌మెంట్ & వైల్డ్ లైఫ్ కన్సర్వేషన్ సొసైటీ ,

"ప్రకృతిని రక్షించండి, అది మిమ్మల్ని రక్షిస్తుంది"
సంప్రదించవలసిన వ్యక్తి:
రమేష్ జెట్టి: 95020 01450

# అందె శ్రీ సంస్మరణ సభ విజయవంతం చేయండి



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని, నవంబర్ 18:** తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ సంస్మరణ సభ విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22న అంబేద్కర్ చౌరస్తాలో సహజ కవి అందెశ్రీ సంస్మరణ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కాసిం, పలువురు ప్రముఖులు పాల్గొంటారని ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్ జిల్లా వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి అవగాహన సదస్సు.




**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 18** కరీంనగర్ జిల్లా వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. చైర్మన్ అబ్దుల్ సమద్ నవాబ్, కమిటీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ,లేయాక్ ఖాద్రీ నెహల్ అహ్మద్, అబ్దుల్ రహేమాన్, కమరోద్దీన్, మోసిన్ ,ఇర్ఫాన్ చాంద్, అజీం ,ఇమ్రాన్ ల ఆధ్వర్యంలో నగరం లోని కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉమ్మీద్ సెంట్రల్ ప్రొటల్ వాక్ఫ్ ప్రాపర్టీస్ సవరణ పై ప్రోజెక్టర్ ద్వారా అవగాహన సదస్సు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా తెలంగాణా వాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఆజ్ మతుల్లాహ్ హుస్సేని విచ్చేసి ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన మస్జీద్ ఈద్గా దర్గా కబ్రాస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మెంబర్స్ లకు ఉమ్మీద్ ప్రొటల్ లో ఎలా అప్లోడ్ చెయ్యాలో వివరించడం జరిగింది. డిసెంబర్ 6 వ తేదీ లోపు చేసుకోవాలని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమం లో పెద్దపల్లికాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎస్క అక్బర్ అలీ సిరిసిల్లచైర్మన్ ఎస్క సాహెబ్ ఐటీ టీం ప్రాజెక్టర్ సభ్యులు మహమ్మద్ గౌసోద్దీన్ యూసుఫ్ పాషా అబూబకర్ ఖాలీద్ సదర్ ఖాజి మన్నెబత్ షా ఖాన్ ముఖయ్యారు షా ఖాన్ మౌలానా అలీమోద్దీన్ సోయబ్ ఉల్లాహ్ ఖాన్ ఖైరోద్దీన్ ముజాహిద్ హుస్సేన్ , 500 మంది వరకు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# రైతులకు లాభాసాటిగా ఆయిల్ పామ్ పంట..

**– కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ డి.వినయ్ కుమార్**





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** ఆయిల్ పామ్ పంటలు వేసుకుంటే రైతులకు లాభాసాటిగా ఉంటాయని కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ డి.వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా సహకార శాఖ, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో జోగిపేట వ్యవసాయ మార్కెట్ గంజ్ లో ఆయిల్ పామ్ పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సదుపాయం ఉన్న అన్ని రకాల భూములకు పామ్ ఆయిల్ పంట అనుకూలమైందన్నారు. ఏడిఏ రమాదేవి మాట్లాడుతూ చెరుకు, మామిడి, పత్తి, మిర్చి పంటలతో పాటు ఇతర పంటలతో పోలిస్తే పామ్ ఆయిల్ పంటకు తక్కువ కూలీలు అవసర పడతారని, కేవలం ఇద్దరి కూలీలతో 10 ఎకరాల భూమి సులభంగా సాగు చేయవచ్చు అని తెలిపారు. ఈ పంటకు చీడపీడల బెడద చాలా తక్కువగా ఉంటుందని ఆమె సూచించారు. ఆయిల్ పామ్ సూపర్వైజర్ శివరాం మాట్లాడుతూ ఒక ఎకరా భూమిలో 57 చెట్లు పెంచవచ్చని, ఒక చెట్టు ఖరీదు 193 రూపాయలు కాగా 28 వేల ఖర్చు వస్తుందన్నారు. మొత్తం ఖర్చు రూ.11,001వేలు కాగా 9,861 రూపాయల ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని ఆయన వివరించారు. పూర్తి వివరాలకు 7680073033, 7680073045 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన రైతులకు కోరారు.

# బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి

**– నవతెలంగాణ పత్రిక నుండి తొలగించాలి**
**– తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**



**తెలుగు వెలుగు హైదరాబాద్**
దళిత జర్నలిస్టు బండి విజయ్ కుమార్ ను అవమానపరుస్తూ సంఘం నుండి బహిష్కరించామని పత్రికా ప్రకటన చేసిన బసవ పున్నయ్య పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని, నవ తెలంగాణ పత్రిక నుండి వెంటనే తొలగించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బసవ పున్నయ్య ఒక దళిత ద్రోహి అన్నారు. నవ తెలంగాణ సంస్థలో పని చేస్తున్న అనేకమంది దళిత జర్నలిస్టులను కుట్రల తో అణచివేశాడని ఆరోపించారు. ప్రజల పక్షాన పని చేసే పత్రికలో పని చేస్తూ పేద దళిత వర్గాలను కించపరుస్తూ అవమానపరిచే విధంగా ప్రకటనలు జారీ చేయడం పట్ల వారు మండిపడ్డారు. దళితుల పక్షాన నిలవాల్సిన ఆ పత్రికలో దళితులను బహిష్కరిస్తున్నట్లు వార్తలు పెట్టడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి వార్తలను ప్రచురిస్తున్న ఆ పత్రిక విలువలు కోల్పోయిందనడానికి నిదర్శనం అన్నారు. వెంటనే ఆ పత్రిక యజమాన్యం ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆ పత్రిక కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం నవంబర్ 19 2025

## నేత్రదానం చేసిన మృతుని కుటుంబ సభ్యులు



యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

పట్టణములో సంతోష్ నగర్ నివాసి రామగిరి అభిలాష్ (31) ఆక్సిడెంటులో గాయపడి మరణించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి నూతి సురేష్ కుమార్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు మంగళవారం అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ-బ్యాంక్ పంపించడం జరిగిందని తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి తండ్రి వసంత, ఆంజనేయులు, తమ్ముడు అగ్ని, సోదరి బావ అంజలి, దేవలకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్. లింగమూర్తి, కె.ఎస్ .వాసు, రామ కృష్ణా రెడ్డి, నూక రమేష్, ఎల్.చంద్రమౌళి, వి. కవిత, వి.అనంతరాములు, చంద్ర ప్రకాష్ అభినందనలు తెలిపారు.

## ఆర్జీ-2 లో ఏఎల్ పి, ఓసిపి-2 ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు



సింగరేణి ఏరియాలో ఏఎల్ పి, ఓసిపి-2, ఇతర విభాగాల ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మంగళవారం సిఈఆర్ క్లబ్ లో జరిగిన కౌన్సిలింగ్ కు ముఖ్యఅతిథిగా ఎస్ఓటుజిఎం మాలోతు రాముడు హాజరై కౌన్సిలింగ్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఉద్యోగి క్వార్టరని పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్వార్టర్స్ కి ఎలాంటి మరమ్మతులు ఉన్నా యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చి మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐయూటిసి నాయకుడు శ్యాంసన్, ఏజీఎం (పర్సనల్) పి. అరవిందరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, సివిల్ ఈఈ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి, సమత తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో కేటీఆర్ పర్యటన...



జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో కేటీఆర్ మంగళవారం పర్యటించారు.నేడు ఆదిలాబాద్ లోని పత్తి రైతులకు మందతు తెలిపెందకు వెళ్లే క్రమంలో మార్గ మధ్యలో మెట్ పల్లి పట్టణంలో ని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులతో కాసేపు పాల్గొనగా, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత లు కార్యకర్తలతో కలిసి పూల మొక్కతో స్వాగతం పలికారు.అనంతరం కాసేపు ముంచటించి ఇక్కనుండి ఆదిలాబాద్ బయలుదేరారు. ఈ కార్యక్రమం లో పలు మండల బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో నలుగురు ఇసుక అక్రమ రవాణాదారుల బైండోవర్

బెజ్జంకి, తెలుగు వెలుగు



బెజ్జంకి మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా కేసుల్లో నలుగురు వ్యక్తులను ఒక ఏడాది పాటు బెజ్జంకి తహసిల్దార్ శ్రీకాంత్ ముందు బైండోవర్ చేసినట్టు బెజ్జంకి పీఎస్ ఏఎస్ఐ శంకర్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన ఎరవెల్లి రాకేష్, ఎరవెల్లి రమేష్, బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామానికి చెందిన నిషాని కుమార్, సొల్లు అజయ్‌లను అక్రమంగా ఇసుక రవాణా చేసిన కేసుల్లో గుర్తించి, చట్టపరమైన చర్యగా వారికి బైండోవర్ విధించినట్లు పోలీసులు చెప్పారు. ఇసుక దందాను అరికట్టేందుకు పోలీసు చర్యలు మరింత కఠినతరం చేస్తున్నట్లు ఎ ఎస్సై శంకర్ రావు తెలిపారు.

## సనుగుల పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి



చందుర్తి తెలుగు వెలుగు

ప్రాథమిక పాఠశాల సనుగులను మండల విద్యాధికారి వి.వినయ కుమార్ తనిఖీ చేషారు ఇందులో భాగంగా వారు అన్ని తరగతులను పరిశీలించి ఉపాధ్యాయుల పని తీరును మరియు విద్యార్థులను వారి పాటాలకు సంబందించిన ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు తదనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులను వారు వంట చేసే తీరుని ప్రత్యక్షంగా పరిశీలించి వంట పాత్రలు వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నాణ్యమైన భోజనం పరిశుభ్రంగా పిల్లలకు అందించాలని మిడ్ డే మీల్స్ మెనూని ఖచితంగా అనుసరించాలని అన్నారు వారి వెంట ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ ఉపాధ్యాయులు నాగమణి. శ్రీనివాస్ ఉన్నారు

# రాజీకి వస్తే వంద కోట్లు ఇస్తా అన్నాడు

**- న్యాయవాద దంపతులు హత్య కేసులో కిషన్ రావు ఆరోపణ**




మంథని, తెలుగు వెలుగు

హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్ రావు-నాగమని దంపతుల హత్యకేసులో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు తమను ప్రోత్సహిస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించడం నిజం కాదని వామన్ రావు తండ్రి గట్టు కిషన్ రావు అన్నారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆయన మాట్లాడుతూ నేను గత 30 ఏండ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని, నాకు న్యాయ వ్యవస్థ పై పూర్తి అవగాహన ఉందని, తన కొడుకు, కోడలును హత్య చేసిన నిందితులను న్యాయపరంగా శిక్షించాలని, వృద్ధ వయసులో తాను తన కుటుంబ సభ్యులతో కలిసి నిందితులకు శిక్ష పడాలని మొదటి నుంచి పోరాడుతున్నానని, న్యాయం వ్యవస్థ పై తమకు నమ్మకం ఉంది కాబట్టే హైకోర్టు, సుప్రీంకోర్టు దాకా వెళ్లి తమ లాయర్లు మేనక గురుస్వామి, భరత్ కుమార్, చంద్రకాంత్ రెడ్డిల సహకారంతో ఈ కేసును సుప్రీం కోర్టు లో వాదించడంతో సుప్రీం కోర్టు సిబిఐ కి అప్పగించిందని, ఈ కేసులో నాకు ఏం తెలవదని శ్రీధర్ బాబు అండదండలతో నేను సుప్రీంకోర్టుకు వెళ్లాలని పుట్ట మధు ఆరోపించడం శ్రీధర్ బాబు పై బురద చల్లడమేనన్నారు. ఈ కేసులో తాము రాజీకొస్తే రూ. 100 కోట్లు ఇస్తామని పుట్ట మధు ఉప్పల్ కు చెందిన ఒక న్యాయవాదితో ఆఫర్ పంపాడని, 100 కోట్లు కాకపోతే ఒక ఫిగర్ చెప్పాలని, అవసరమైతే సుప్రీంకోర్టు జడ్జిని కూడా కొంటామని, మా అడ్వకేట్ తో మాట్లాడారని కిషన్ రావు ఆరోపించారు. ఈ కేసుతో పుట్ట మధుకు గాని ఆయన భార్యకు గాని సంబంధం లేదని ఆరోపిస్తున్నారని, పుట్ట మధుకు ఈ అత్తయ్యతో సంబంధం లేకుంటే తమ కుటుంబాన్ని ఒక్కసారైనా పుట్ట మధు వచ్చి పరామర్శించారా.. అని వామన్ రావు తమ్ముడు చంద్రశేఖర్ ప్రశ్నించారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు వద్ద పుట్ట మధు తన తండ్రి కలిసి ఉండేవారని అన్నారు.

వామన్ రావు హత్యతో సంబంధం లేకుంటే ముద్దాయిల కోసం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లావు మధు. గట్టు వామన్ రావు దంపతుల హత్యతో మీకు సంబంధం లేకుంటే సుప్రీంకోర్టులో గుంజపడుకు చెందిన ముద్దాయిలైన పూదరి లచ్చయ్య ఏ-5, అక్కపాక కుమార్ ఏ-3ల కోసం తేదీ 18-11 2002, 28-03-2003, 11-08- 2003 తేదీలలో సుప్రీంకోర్టుకు నువ్వు పోయింది నిజం కాదా వారికి లక్షలు ఖర్చుపెట్టి బెలు ఇప్పించింది నిజం కాదా చెప్పాలని, ఉదారి లచ్చయ్య, అక్కపాక కుమార్ లకు సుప్రీంకోర్టులో వాదించి, బెయిల్ తీసుకునే అంత స్తోమత లేదని, మరి వారి తరఫున ఎందుకు నువ్వు ముందుండి నడిచి బెయిల్ ఇప్పించావని పుట్ట మధును వారు ప్రశ్నించారు. ఇకమీదట సంబంధం లేని మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే న్యాయపరంగా పోరాడుతామన్నారు. న్యాయ వ్యవస్థ పై తమ కుటుంబానికి నమ్మకం ఉందని తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకుండా, తన కొడుకును, కోడలును పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన నిందితులకు సుప్రీంకోర్టులో శిక్ష పడే వరకు ఇలాగే పోరాడుతామని వారు తెలిపారు.

# ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల భద్రత, సురక్షిత ప్రయాణం మొదటి ప్రాధాన్యత

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు



వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా, రోడ్డు ప్రమాద రహిత ప్రాంతంగా మార్చాలానే సదుద్దేశంతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంలో భాగంగా రాత్రి వేళల్లో వాహన రాకపోకలు తగ్గించాలని, రోడ్ల పక్కన వాహనాల పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో రాత్రి సమయంలో ఆలస్యంగా, తెల్లవారుజామున వాహనాల ప్రయాణం కారణంగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీసు శాఖ, లా అండ్ ఆర్డర్ పోలీస్ సంయుక్తంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, మితిమీరిన అతివేగం వంటి ఇతర కారణాలతో రాత్రి, తెల్లవారుజామున సమయంలో ఎక్కువ ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, రాత్రి 11 గంటల తరువాత అవసరంలేని, ప్రయాణాలు చేయకుండా, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేసేలా ఉండాలని ప్రజలను కోరారు. రాత్రి వేళల్లో రోడ్ల పక్కకు వాహనాలను నిర్లక్ష్యంగా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ కావున రోడ్లు, హైవేలు, జంక్షన్లు, సర్వీస్ రోడ్లపై బాధ్యత రాహిత్యంగా పార్క్ చేసిన వాహనాలపై ట్రాఫిక్ మరియు లాఅండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు, వాహనదారులు అత్యవసర పరిస్థితుల్లో తప్ప రాత్రి ఆలస్యంగా ప్రయాణాలు చేయడం మానుకోవాలని సూచించారు.

రోడ్ల పక్కన, నేషనల్ హైవేలు, జంక్షన్లు మరియు సర్వీస్ రోడ్లపై వాహనాలను పార్క్ చేయకూడదని, వాహనంలో సాంకేతిక లోపం కారణంగా నిలిపివేయాల్సి వస్తే వెంటనే హెచ్చరిక లైట్లు ఆన్ చేసి, సహాయం కోసం హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ, భద్రత మొదటి ప్రాధాన్యత అని రాత్రి వేళల్లో పర్యవేక్షణ, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ విధులు, ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు సీపీ తెలిపారు.

# నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- నిర్దేశిత లక్ష్యం మేరకు 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి**
**- రామగుండం కార్పొరేషన్ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు



రామగుండం నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (లోకల్ బాడీస్) తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. టీ.యూ.ఐ.డి.ఎఫ్ క్రింద ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పనులు నాణ్యతను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.

నగర్ కార్పొరేషన్ పరిధిలో ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దిష్ట లక్ష్యం ప్రకారం 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ సకాలంలో రెన్యువల్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, రోడ్డుపై ఒక ప్లాస్టిక్ కవర్ కూడా ఉండటానికి వీలు లేదని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలన్నారు.

ఈ సమావేశంలో ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిషేధం పై ప్రతిజ్ఞ



చందుర్తి తెలుగు వెలుగు



చందుర్థిబీ ప్రాథమిక పాఠశాల సనుగులలో మాదక ద్రవ్యాల వాడకాన్ని నిషేధించాలని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేషారు ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిరోధకం చాలా ముఖ్యమని వాటి వలన యువత జీవితం నాశనం ఔతుందని అన్నారు

మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు క్రియాశీల భాగస్వామి అవ్వాలని డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరించాలని ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగే పోరాటంలో తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ కోరెపు శ్రీనివాస్ న్యాతరి నాగమణి చింతల హరిష్మా మాదవి నవ్య పిల్లలు పాల్గొన్నారు

## రేపటి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి**

బెజ్జంకి, తెలుగు వెలుగు



మండల పరిధిలోని పలు రోడ్లను వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన బైక్ ర్యాలీలో ప్రజలు, పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలో ప్రజల కష్టాలను నిరసన రూపంలో ప్రభుత్వానికి తెలిసేలా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని బేగంపేట నుండి పోతారం క్రాసింగ్ వరకు మండల కేంద్రం నుండి కల్లేపల్లి వరకు, మండల కేంద్రం నుండి గుండారం వరకు, వీరాపూర్ నుండి బేగంపేట వరకు, బేగంపేట నుండి కాసింపేట వరకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాని పాలక ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా రాజకీయాలు చేస్తుందని వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల కష్టాలు నెరవేర్చాలని సదుద్దేశంతో శాంతియుత మార్గంలో బైక్ ర్యాలీ చేపట్టడం జరిగిందని ఈ ర్యాలీలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు పార్టీలకతీతంగా పాల్గొని ప్రజాభిష్టాన్ని ప్రభుత్వానికి తెలిసే విధంగా చర్య చేపట్టాలని మహిపాల్ రెడ్డి కోరారు. ర్యాలీ బేగంపేట నుండి ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, మొదట బేగంపేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి రోడ్ల వివరాలు వినతిపత్రుని అందజేసి ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని మహిపాల్ రెడ్డి వివరించారు.

# దేశ ఐక్యతకు వల్లభాయ్ పటేల్ విశేష కృషి

» రాబోయే తరాల్లో ఇదే స్ఫూర్తి కొనసాగాలి
» అన్ని రంగాల్లో దేశ అభివృద్ధి
» కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
» యూనిటీ మార్చ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమాలు
» హాజరైన ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గీతే






**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
దేశ ఐక్యతకు మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని యూనిటీ మార్చ్, నషా ముక్త్ భారత్ కార్యక్రమం చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద, కొత్త చెరువు వద్ద జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు. ముందుగా మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ నుంచి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ, విద్యాలయాల విద్యార్థులు, ఎన్ సీ సీ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో కొత్త చెరువు వద్దకు యూనిటీ మార్చ్ లో భాగంగా తరలివెళ్లారు. కొత్త చెరువు పార్కులో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమం వద్ద నషా ముక్త్ భారత్ పై సిరిసిల్ల మెడికల్ కాలేజీ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ద్వారా ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 500 లకు పైగా ఉన్న సంస్థానలను సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏకం చేసి, దేశ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. నిజాం ప్రాంతాన్ని దేశంలో కలిపారని గుర్తు చేశారు. పటేల్ స్ఫూర్తితో యువత దేశ ఐక్యతకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వికసిత్ భారత్ - 2047 లో భాగంగా అన్ని రంగాలను ప్రధాని వృద్ధిలోకి తీసుకువెళ్తున్నారని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపు ఇచ్చారు. దేశంలో 5కోట్ల 70 లక్షల మంది డ్రగ్స్ బారిన పడి ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ దేశ ఐక్యత, అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. పటేల్ కృషితోనే దేశంలో వివిధ సంస్థానాలు కలిశాయని వివరించారు.

### వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ రహిత జిల్లాకు కృషి

విద్యాశాఖ, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, జిల్లా సంక్షేమ శాఖ, పోలీసుల సమన్వయంతో జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డ్రగ్స్ తో కలిగే నష్టాలు ఇబ్బందులపై అవగాహన కలిగించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. దేశ ఐక్యత, అభివృద్ధికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలను కొనియాడారు.

### సమాచారం ఇవ్వాలి

జిల్లాలో ఎక్కడైనా డ్రగ్స్ వ్యాప్తి చేస్తున్న సమాచారం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ మహేష్ బి గితే పేర్కొన్నారు. డ్రగ్స్ రహిత జిల్లా కోసం ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామని తెలిపారు. వైద్య కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ భరోసా ఇచ్చారు. ఏమీ కావాలో తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఫ్లాష్ మాబ్ ద్వారా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్ వై కే కో ఆర్డినేటర్ రాంబాబు,డీవైఎస్ఓ రాందాస్, డీఐఈఓ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.**



**కొడిమ్యాల తెలుగు వెలుగు**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఓపి రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ రూమ్ లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందులను ఎక్స్పైరీ డేట్ చూసుకుంటూ పేషెంట్స్ కి ఇవ్వవలెనని తెలిపారు. తర్వాత ఇమ్యునైజేషన్ గదిని పరిశీలించారు. పిల్లలకు ఇచ్చే టీకాలను సరైన టెంపరేచర్ నందు భద్రపరచవలనని సూచించారు. ల్యాబ్ ను పరిశీలించి పేషెంట్స్ కి అవసరమైన రక్త పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వవలెనని చెప్పారు. మాదకద్రవ్యాలు వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, జీవితాలు కోల్పోతారని, కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని జరిగే అనర్థాల గురించి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ సిబ్బంది మరియు ప్రజల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ , మండల వైద్య అధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, డిపిఓ (ఎన్సిడి) రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, సత్యప్రసాద్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ నిర్మాణానికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం

-ప్రతి ఒక్కరు పోరాటం చేయాలి -పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా
-మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ



**యైటింక్లయిన్ తెలుగు వెలుగు**
మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా, అమ్మకం వంటి కార్యకలాపాలను పూర్తిగా ఆరికట్టే దిశగా ప్రభుత్వం చేపడుతున్న "నషా ముక్త్ భారత్" కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రస్తుత సమాజాన్ని, యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ప్రతి ఒక్కరు బాధ్యతగా పోరాటం చేయాలని తెలిపారు.
ఈ సందర్భంగా మంగళవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బంది, సీపీఓ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్కు దూరంగా ఉండాలని, ఇతరులను కూడా దూరంగా ఉండేలా చైతన్యం కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం, వినియోగం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచార అందించాలన్నారు. యువతలో అవగాహన పెంచేందుకుగాను స్కూళ్లు, కాలేజీలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను రామగుండం పోలీస్ కమీషనరేట్ లో నిర్వహించడం అదే విదంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై ప్రత్యేకంగా నిఘా పెట్టి వారిని పట్టుకోవడం అదేవిదంగా మత్తుకు బానిసలుగా మారి సేవించే వారిని పట్టుకొని తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ కి నిర్వహించడం రిహాబ్లేటేషన్ సెంటర్లకు పంపించడం జరుగుతుందని తెలిపారు.
నషా ముక్త్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజల యువత సహకారం కీలకమని, డ్రగ్లను నిర్మూలన చర్యలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీసులు మరింత కఠిన చర్యలు వ్యవహరిస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏవో శ్రీనివాస్, వివిధ వింగ్స్ సీఐలు రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ గౌడ్, బాబురావు, నార్కోటిక్ వింగ్ సీఐ రాజ్ కుమార్, ఆర్ ఐ లు శ్రీనివాస్ వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**బెజ్జంకి తెలుగు వెలుగు**
సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని విద్యార్థి దశ నుండే మధ్యప్రదేశ్ ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని బెజ్జంకి ఏఎస్ఐ సంగీతం శంకర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పాఠశాల విద్యార్థులు గ్రామస్తులకు మత్తు పదార్థాల వినియోగం నిషేధం దాని పట్ల జరిగే అవాంతరాలపై విశేషంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మత్స్యపదార్థాలతో జరిగే మార్చాలని ఆపదలను కళ్ళకు కట్టినట్లు శంకరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జబ్బర్ లాల్, కానిస్టేబుళ్లు నాంపల్లి శ్రీనివాస్, సాయి, పృథ్వి, సునీల్, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు**
తోటి స్నేహితుడు అభిలాష్ మృతి చెందిన కుటుంబానికి విశ్వాస్ తేజస్సు ఎన్ పీఓ అధ్యక్షుడు బాదే రవితేజ ఆర్థిక చేయూతనందించారు. మంగళవారం ఆయన ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆయన మాజీ కార్పొరేటర్ మంది కిషన్ రెడ్డి, సాగంటి శంకర్, టీ. రాజయ్య తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**కరీంనగర్ తెలుగు వెలుగు, నవంబర్ 18**
బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు.

# మంథనిలో కార్తీక శోభ

**- లక్ష దీపాలతో కళకళలాడిన శివపార్వతుల కళ్యాణం**





**మంథని, తెలుగు వెలుగు**
కార్తీక మాసం ఎంతో విశిష్టత కలిగిన పౌర్ణమితి బుధవారం ప్రారంభమై ఈనెల 19 అమావాస్య తిథి బుధవారం రోజుతో ముగుస్తుంది. మంథని పట్టణంలోని శివాలయాలు భక్తుల రాకతో పండుగ వాతావరణము సంతరించుకుంది. మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ భిక్షేశ్వర స్వామి, శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి ఆలయాల్లో విశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ముఖ్యంగా మొట్టమొదటిసారిగా ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్లో లక్ష దీపాలతో ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే శివపార్వతుల కళ్యాణానికి కూడా భారీగా ఏర్పాటు చేయడం విశేషం. కార్తీక మాసం చివరి సోమవారం రోజున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో మంథని వాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. చూడముచ్చటగా సాగిన ఈ కార్యక్రమాన్ని గెలిపించడానికి వేలాది సంఖ్యలో భక్తులు ప్రాంగణానికి చేరుకున్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేస్తుండడంతో భారీ భద్రత ఏర్పాట్లు కూడా చేశారు.

### కార్తీక మాసం విశిష్టత

కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి ఒక విశిష్టమైన పర్వదినం. ఆధ్యాత్మిక వేత్తలకు, భక్తులకు ఆనందాన్ని పంచి ఇచ్చే పండుగ కార్తిక పౌర్ణమి. తెల్లని వెన్నెల రాత్రులకు పేరెన్నికగన్న కార్తికం శరత్కాలం నింగికి నేలకు శోభను చేకూరుస్తుంది'. వానాకాలంలో దేవలోకాలకు తరలిపోయిన రాజహంసలు శరత్కాలం రాగానే క్రౌంచ పర్వత రంధ్రం ద్వారా తిరిగి భూలోకానికి వస్తాయని శాస్త్రాలు చెప్పబడింది.
ఆధ్యాత్మిక పరులకు కార్తీక పౌర్ణమి ఆనందదాయకం. దానికి అనువైన రోజు కార్తిక పున్నమి. కార్తీక మాసాన్ని వెన్నెల మాసం అని అమృత, మానద, పూష, తుష్టి, పుష్టి, రతి, ధృతి, శశిని, చంద్రిక, కాంతి, జ్యోత్స్న, శ్రీ, ప్రీతి, అంగద, పూర్ణ, పూర్ణామృత- అనే పదహారు కళలతో నిండుగా వెలిగే పున్నమి చంద్రుడి అతిలోక సౌందర్యాన్ని తనివితీరా ఆస్వాదించాలంటే కార్తిక పౌర్ణమిని మించిన రోజు లేదని శాస్త్ర ప్రవచనము.

## జిల్లా వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ఉమ్మడి అవగాహన సదస్సు







**కరీంనగర్ తెలుగు వెలుగు**
కరీంనగర్ జిల్లా వక్ఫ్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది చైర్మన్ అబ్దుల్ సమద్ నవాబ్ మరియు కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ లేయిక్ ఖాద్రీ నెహల్ అహ్మద్ అబ్దుల్ రహేమాన్ కమరోద్దీన్ మోసిన్ ఇర్ఫాన్ చాంద్ అజీం ఇమ్రాన్ ల ఆధ్వర్యంలో నగరం లోని కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉమ్మీద్ సెంట్రల్ ప్రొటల్ వాక్ఫ్ ప్రాపర్టీస్ సవరణ పై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన సదస్సు చెయ్యడం జరిగింది
ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా తెలంగాణా వాక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ ఆజ్ మతుల్లాహ్ హుస్సేని విచ్చేసి ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన మస్జీద్ ఈద్గా దర్గా కబ్రాస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మెంబర్స్ లకు ఉమ్మీద్ ప్రొటల్ లో ఎలా అప్లోడ్ చెయ్యాలో వివరించడం జరిగింది డిసెంబర్ 6 వ తేదీ లోపు చేసుకోవాలని చెప్పడం జరిగింది
ఈ కార్యక్రమం లో పెద్దపల్లి కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ ఎస్క్ అక్బర్ అలీ సిరిసిల్లచైర్మన్ ఎస్క్ సాహెబ్ ఐటీ టీం ప్రాజెక్టర్ సభ్యులు మహమ్మద్ గౌసోద్దీన్ యూసుఫ్ పాషా అబూబకర్ ఖాలీద్ సదర్ ఖాజి మన్జెబత్ షా ఖాన్ ముఖయ్యారు షా ఖాన్ మౌలానా అలీమోద్దీన్ సోయబ్ ఉల్లాహ్ ఖాన్ ఖైరోద్దీన్ ముజాహిద్ హుస్సేన్ మరియు 500 మంది వరకు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# నీడలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**– నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి**



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నంబర్ 18**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలోని మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి పరిశీలించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ పరిపాలన తీసుకువస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలలో భాగంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్న మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎటువంటి నిరుపేదలకు ఇళ్లను ఇవ్వలేని గత ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్రంలో అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిరుపేదలకు గూడు కట్టుకునే విధంగా వారికి ఎంతో కొంత సహాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తుల ఉండదని నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సజావుగా సాగడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం సమాజం కాదని ఆయన మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో బాగుపడతారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నా తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఎటువంటి మోసాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో రెండు చోట్ల అసెంబ్లీ మధ్యంతర ఎన్నికలను నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీ విజయకేతనం పలికింది అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన సజావుగా సాగుతుందని చెప్పుకోవడానికి నిదర్శనమని ఆయన కొనియాడారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఎటువంటి రిజర్వేషన్లు ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అందరం కృషి చేయాలని ఆయన తెలియజేశారు మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చడంతోనే కాంగ్రెస్ పార్టీకి ఒక విలువ అనేది ఉండడంతోనే జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి నీ గెలిపించుకున్నామని అలాగే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం ఎటువంటి కలవపాలు మనసులో పెట్టుకోకుండా గ్రామాల అభివృద్ధి కోసం అయినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుచుకొని ప్రయత్నంలోనే ఉండాలని ఆయన కొనియాడారు ఆయన కొనియాడారు ఈ అనుగులపల్లి శ్రీనివాస్ మైస గౌడ్ పేట స్వామి బంజా శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన

**– నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ**



**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా శిశు వికాలంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై జేఎన్టీయూ యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లాలో మాదక ద్రవ్యాల మహిళా శిశు సంక్షేమ, అక్రమ రవాణాను అరికట్టేందుకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణా ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలలో "యాంటి డ్రగ్ కమిటీలు" ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా యంత్రాంగానికి తెలియపర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లాను మాదక ద్రవ్య రహిత జిల్లాయే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణా ప్రభుత్వము "మిషన్ పరివర్తన" కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లుగా తెలియజేసారు. జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి, జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రొఫెసర్ విశ్వనాథ్ రాజు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేషం, నషాముక్తుభారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్, మహిళా శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించాలి



**– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**– భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ కు వచ్చే భక్తులకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు కల్పించాల్సిన వసతులపై ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భీమేశ్వర స్వామి ఆలయానికి రోజు ఎందరు భక్తులు వస్తున్నారు? ఏ మొక్కులు చెల్లించుకుంటున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భీమేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య అనుగుణంగా ఆలయంలో వసతులు కల్పించాలని సూచించారు.క్యూలైన్లు, వివిధ ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ముందు ఉన్న రావి చెట్టు వద్ద భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, ఆర్ అండ్ బీ ఈఈ నరసింహచారి, ఆలయ ఈఈ రాజేష్, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**– పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి**
**– కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**
**– వేములవాడ ఏరియా ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షలు విలువైన పరికరాలు అందజేత, ప్రారంభం**
**– హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. సీఎస్ఆర్ కింద వేములవాడ ఏరియా ఆసుపత్రికి అందించిన రూ. కోటి 80 లక్షల విలువైన వైద్య పరికరాలను మంగళవారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్, ఇతర విభాగాల్లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించి, వాటి వినియోగం పై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశ్యంతో సీఎస్ఆర్ కింద కోటి 80 లక్షల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించామని తెలిపారు. వైద్యులు ఆయా పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఈసీజీ మిషన్లు, మల్టీ మానిటర్, ఆటో క్లేవ్ లార్జ్, డైతెర్మి మిషన్, డబుల్ డోర్ ఓటిలైట్, అనస్థీషియా వర్క్ స్టేషన్, ఫెటల్ మానిటర్ సీటీజీ, ఈఎన్టీ సర్జికల్ మైక్రో స్కోప్, మార్చురీ క్యాబినెట్ ఫోర్ బాడీ, జనరల్ సర్జరీ ఓటి టేబుల్, ఎమర్జెన్సీ రికవరీ ట్రోలీ, చైర్ త్రీ సీటర్, ఈఎన్ టీ హెడ్ లైట్, సిరంజీ పంప్ యూనిట్, క్లినికల్ సక్షన్ ఆపరాటస్ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయ్, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ తల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**– దర్శనానికి రెండు గంటల సమయం**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సూపరింటెండెంట్ గుట్ట రాజు, ఇన్స్పెక్టర్లు రాజేశ్వరరావు, శ్యామ్, సిబ్బంది ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


## వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధిపై కీలక సమావేశం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి, విస్తరణే లక్ష్యంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన మంగళవారం కార్యవర్గ సమావేశం జరిగింది. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలోని 12 ఎకరాల భూమి మార్కెట్ కమిటీకి స్థలాన్ని కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఈ నిర్మాణం పూర్తి కావాలని, తద్వారా స్థానిక రైతాంగానికి, ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైర్మన్ అన్నారు. ?నూతన మార్కెట్ నిర్మాణం పూర్తయితే, వేములవాడ ప్రాంత రైతాంగానికి అనేక సేవలు, మెరుగైన సౌకర్యాలు లభించే అవకాశం ఉందని అన్నారు. మార్కెట్ కమిటీకి చెందిన మూడు షటర్ల కాల పరిమితి ముగుస్తుండటంతో, వాటిని తిరిగి లీజుకి ఇచ్చేందుకు టెండర్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## తెరపైకి మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి .....

**– రిజర్వేషన్లపై స్పష్టత లేక అనిశ్చితి**
**– ఆశావాహుల్లో అయోమయం...**




**బెజ్జంకి, తెలుగు వెలుగు**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా రాజకీయ చర్చలు మళ్లీ వేగం పుంజుకున్నాయి. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల వంటి స్థానిక సంస్థల పాలనను ప్రభావితం చేసే ఈ ఎన్నికలను ప్రజలు మాత్రమే కాకుండా, రాజకీయ ఆశావాహులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
గత కొన్నాళ్లుగా ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడంతో నాయకుల్లో ఒకింత ఆత్రుత నెలకొనగా, ఇప్పుడు ఎన్నికల చర్చలు మరోసారి ముమ్మరంగా సాగుతున్నాయి.
అయితే ఎన్నికల వేడి పెరుగుతున్న కొద్దీ, రిజర్వేషన్ల స్పష్టత లేకపోవడం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. వర్గాల వారీగా స్థానాలు ఎలా కేటాయిస్తారు? మహిళలకు శాతం ఎంత? ఎస్సీ-ఎస్టీ-బీసీ విభజన ఎలా ఉంటుంది? అనే అంశాలపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం ప్రకటించకపోవడంతో ఆశావహుల గుండె చప్పుడు పెరిగింది.
తమ కలల పదవులు రాబోతున్నాయా? రాదా? అన్న సందేహాల వలయంలో చాలా మంది నాయకులు వ్యూహాలు సిద్ధం చేసుకోలేక ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనులు చేసి ఇపుడు ప్రజల్లో పాప్యులారిటీ పెంచుకున్న నాయకులకు రిజర్వేషన్ మార్పులు అనుకోని దెబ్బ తగలొచ్చనే భయం ఎక్కువగా ఉంది.
స్థానిక స్థాయిలో కూడా ఇదే సందిగ్ధత. సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల నుంచి మండల%-%జిల్లా పరిషత్ స్థాయి నాయకులవరకు అందరూ రాబోయే రిజర్వేషన్ జాబితాపైనే తమ భవిష్యత్తు అట్టడుగున ఉన్నట్లు భావిస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికే రాజకీయ చర్చలు దుస్సాహసంగా కనిపిస్తున్నాయి. పాత విభేదాలు, కొత్త కూటములు, సమీకరణాలు అన్నీ రిజర్వేషన్లపై ఆధారపడి మార్పు చెందే పరిస్థితి.
ఇక రాజకీయ పార్టీల వ్యూహాలకు కూడా కసరత్తులు మొదలయ్యాయి. ఏ ప్రాంతాల్లో ఎవర్ని రంగంలోకి దింపాలన్న దానిపై వ్యూహకర్తల ఆలోచనలు వేగంగా మారుతున్నాయి. అయితే రిజర్వేషన్ జాబితా వచ్చేవరకూ అధికారిక నిర్ణయాలు ఏవి ఖరారు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు.ప్రభుత్వం ఎంత త్వరగా రిజర్వేషన్లపై స్పష్టత ఇస్తే, ఎన్నికల ఏర్పాట్లు అంత సజావుగా జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా వెలువడటం కోసం రాష్ట్రం మొత్తం ఎదురు చూస్తున్నా, ఆశావహుల కళ్లన్నీ రిజర్వేషన్ జాబితాపై నిలిచాయి.

## ఎపిలో జోరుగా ధాన్యం కొనుగోళ్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రంలో నేటి వరకు 2 లక్షల 36 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం.. గత ఏడాదితో పోల్చితే 36 శాతం అదనంగా కొనుగోలు చేశామన్నారు. గత ఏడాది ఈ సమయానికి లక్షా 81 వేల మెట్రిక్ టన్నులు సేకరించడం జరిగింది.. క్షేత్ర స్థాయిలో 16 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు.. గత ఏడాది 48 గంటల్లో రైతుల అకౌంట్లలో నగదు జమ చేస్తే, ఈ ఏడాది 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం.. ఇప్పటి వరకు 560 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం.. అలాగే, 32 వేల 793 మంది రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఇక, ఈ సారి 6 వేల 600 మంది కౌలు రైతుల నుంచి కూడా ధ్యానం కొనుగోలు చేశామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. రైతులకి ఇబ్బందులు కలగకుండా అవసరమైన రూ. 6 కోట్ల 34 లక్షల గన్ని బ్యాగ్స్ సిద్ధంగా ఉంచాం..

తెలుగు-వెలుగు
బుధవారం నవంబర్ 19 2025

# కమ్యూనిస్టు పార్టీ శతజయంతి

**ఖమ్మంలో మహాసభకు భారీగా ప్రజానికం రావాలంటూ విజ్ఞప్తి జంగల్, జమేన్" ఉద్యమం ప్రజల్లోకి రావాలి సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హనుమకొండకు చేరిన బస్సు సీపీఐ ప్రచార జాతా ఎల్కతుర్తి,లో స్వాగతం పలికిన శ్రేణులు**





భారత కమ్యూనిస్టు పార్టీ శతవత్సరోత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న మహాబహిరంగ సభకు తెలంగాణ జిల్లాల ప్రజలు విశాలంగా తరలిరావాలని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్ర సమితి నిర్ణయం మేరకు "జై జంగల్, జమేన్" ఉద్యమం చరిత్రను మరోసారి ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు, ప్రజా పోరాటాల స్ఫూర్తిని తిరిగి జ్వలింపజేయాలనే ధ్యేయంతో ఈ సమాహారం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ప్రయాణం ఈ దేశంలో సామాజిక న్యాయం, భూమి కోసం పోరాటం, కార్మిక–రైతు హక్కుల సాధనకు అంకితమై ఉంది" అని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భవించిన దశ నుండి "దున్నేవారికి భూమి" అనే నినాదమే కోట్లాది పేదల జీవన మార్గాన్ని మార్చిందని గుర్తు చేశారు.రాజ్య హింసకు వ్యతిరేకంగా చారిత్రక పోరాటంమన తెలంగాణ జిల్లాల్లో రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా జరిగిన అన్యాయాలు, హింసాత్మక చర్యలపై కమ్యూనిస్టు పార్టీ ఎప్పటికప్పుడు ప్రశ్నించిందని, ప్రజా సమస్యలపై రాజశక్తిని నిలదీసిన చరిత్రకే పార్టీ నిలబడినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలోనూ అనేకమంది పోరాటకారులు ప్రాణత్యాగం చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. కార్మిక, రైతు, దళిత, గిరిజన హక్కుల కోసం నిరంతర పోరాటం.దేశంలోని కార్మిక హక్కులు, రైతు హక్కులు, విద్యార్థుల హక్కులు, ముఖ్యంగా దళితులు, ఆదివాసులు, గిరిజనుల జీవించే హక్కు కోసం కమ్యూనిస్టు పార్టీ గత 100 ఏళు గా నిరంతరంగా పోరాడుతూ వచ్చింది. "జీవించే హక్కు %–% వినే హక్కు" ప్రజాస్వామ్యానికి పునాది అంటూ, నేటి రాజకీయ పరిస్థితుల్లో ఆ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని నాయకులు వ్యాఖ్యానించారు.దళితులు%–%ఆదివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్న పిలుపుభూమి, అరణ్యం, నీరు, విద్య, ఉపాధి, స్వాభిమాన హక్కుల కోసం పోరాటాల చరిత్రను భవిష్యత్తు తరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఖమ్మంలో జరగబోయే ఈ శతజయంతి సభ కీలకమని పార్టీ నాయకులు తెలిపారు.

ఈ మహాసభను విజయవంతం చేయడానికి దళితులు, గిరిజనులు, ఆదివాసులు ప్రజా స్వామ్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చాడ వెంకటరెడ్డి మాజీ ఎమ్మెల్యే తక్కల్లపల్లి శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి. కలవేని శంకర్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిపిఐ నాయకులు మారుపాక అనిల్ కుమార్ మణికంఠ రెడ్డి పల్లె నరసింహ కన్నం లక్ష్మీనారాయణ నేదునూరి జ్యోతి కర్రె బిక్షపతి ఆదర్ శ్రీనివాస్ మంద సదాలక్ష్మి మధ్యల ఎల్లేష్ తోట బిక్షపతి స్థిరబోయిన కరుణాకర్ ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ మర్రి శ్రీనివాస్ కామెర వెంకటరమణ శనిగరపు రాజ్ కుమార్ మరి విజయ్ గడ్డం రాజనర్స్ నకిర్త ఓదెలు జక్కు రాజు గౌడ్ నిమ్మల మనోహర్ తండ మొండయ్య బొంత మల్లయ్య వేముల కృష్ణ తులసి రామ్ మోహన్ రెడ్డి గడ్డం లలిత తిరుమల తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను కలిసిన రూరల్ ఎస్ఐ ఉమా సాగర్



జగిత్యాల రూరల్ ఎస్ఐ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమా సాగర్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను అయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతరావు





భువనగిరి:–మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆద్వర్యంలో మంగళవారం రోజున జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,రెవిన్యూఅదనపు కలెక్టర్ వీరా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సమక్షంలో అధికారులు,ఉద్యోగులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు.గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు తెలిపారు.అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,టీజేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు,వైద్య శాఖ అధికారి డా.మనోహర్,జిల్లా,పలు విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిరోదానికి యువత సంకల్పం తీసుకోవాలి








నష ముక్త్ భారత్ అభియాన్ ను ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినా సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మధిర నందు మహిళ శిశు సంక్షమశాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సాంబయ్య గారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అటువంటి వ్యక్తులు తారసపడితే వారిని మంచి మార్గంలో నడిపించటానికి ప్రయత్నం చేయాలనీ కోరారు మరొక అతిధి కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీ మాధవరపు నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీఓ గారు మాట్లాడుతూ మత్తు పదార్ధాల వలన సామజికంగా ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టం జరుగుతున్నదని తెలిపారు ఐసీడీస్ నుండి శ్రీ గుడపాటి కృష్ణ గారు మాట్లాడుతూ యువత దేశానికి చాలా అవసరం అని కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు కొనసాగాలని కోరారు షేర్ సేవా సంస్థ కౌన్సిలర్ హనుమంతరావు గారు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించే లక్ష్యణాలను గురించి తెలిపారు అనంతరం విద్యారులచే ప్రతిజ్ఞ చేసారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు షేర్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ."

**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల**






మహబూబాబాద్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ మరియు అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులందరూ మొదట తమ తల్లిదండ్రులను మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కుటుంబాలలో ఆర్థికపరమైన సమస్యలతో పాటు, ఆరోగ్యపరమైన సమస్యలతో చాలామంది తమ జీవితాలను కోల్పోతున్నారని, ఆల్కహాలు, సారాయి, గంజాయి మొదలగు వాటిని సేవించడం వల్ల చాలామంది విద్యార్థులు తమ జీవితాలను కోల్పోతున్నారని, యవ్వనం లోనే చనిపోతున్నారని ఈ అంశాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులు కోరారు. మత్తుపదార్థాలను అక్రమంగా రవాణా చేసే వ్యక్తులను గుర్తించి సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ,అలాగే తమ పరిసరాలలో ఎక్కడైనా మత్తుకు బానిసలైన వ్యక్తులను కౌన్సిలింగ్ చేసి, వాటిని తీసుకోకుండా అవగాహన కల్పించాలని , తమ కుటుంబాలలో ఉన్న తల్లిదండ్రులను ఇకనుండి వాటికి దూరంగా మీ ఇంటి నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులుఎం.కుమార్, స్టూడెంట్ కౌన్సిలర్ బి శ్రీను, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జె స్వాతి, చొప్పరి శ్రీనివాస్, అధ్యాపకులు పర్వీన్ బేగం, సాదిక్ అలీ, రవి కిరణ్, నవీన్ భార్గవి సురేందర్ కిరణ్ కుమార్ సరిత స్వరూప సృజన శ్రవణ్ బుడమ రవి పూర్ణిమ భాగ్యలక్ష్మి లక్ష్మి సత్యనారాయణ కళావతి పాల్గొన్నారు

# జాతీయ స్థాయి షాట్ పుట్ లో ఎంపికైన నిత్యశ్రీ

**నిత్యశ్రీ ని అభినందించిన న్యూ డైమన్షన్ ఉన్నత పాఠశాల యాజమాన్యం**




భువనగిరి పట్టణ కేంద్రంలోని న్యూ డైమెన్షన్ ఉన్నత పాఠశాల 8 వ తరగతి విద్యార్థి నిత్యశ్రీ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2025రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 14నుండి 16వరకు నిర్వహించారు.ఈ అథ్లెటిక్స్ విభాగం లో షాట్ ఫుట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయిలో జూనియర్ కేటగిరికి ఎంపిక కావడంతో పాఠశాల యాజమాన్యం,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ పులిమామిడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ షాట్ ఫుట్ లో రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఎంపిక అయిన మా పాఠశాల విద్యార్థి నిత్యశ్రీ భవిష్యత్ లో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని కోరుకున్నారు.మా పాఠశాల తరుపున నిత్యశ్రీ కి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి షాట్ ఫుట్ పోటీల్లో విజేతగా నిలిచి యాదాద్రి జిల్లాకి మా పాఠశాల కి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సూచిత్ర సుభాష్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు రూపాలి బిదారి,స్పోర్ట్స్ ఇంచార్జ్ విష్ణు రెడ్డి,పి ఈ టి లు నరేష్,లక్ష్మీ,పాఠశాల కోచ్ బృందం,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం.



ఆమనగల్ మండలం మూర్తిజపల్లి హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం హనుమాన్ దేవాలయ కమిటీకి అందజేసినట్లు కర్ణాటిసాయిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. మూర్తుజాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మండ్లను మంజూరు చేస్తున్నదని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తుల కోరిక మేరకు హనుమాన్ దేవాలయం మరమ్మతులకు నోచుకోక కళావిహీనంగా తయారైందని దీనికోసం లక్ష రూపాయలు ఎమ్మెల్యే సమక్షంలో మూర్తుజాపల్లి దేవాలయం కమిటీకి అందజేసినట్లు కర్ణాటిశాయి రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నర్సింలు.కాంగ్రెస్ పార్టీలో జిల్లా నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి. నరెందర్ రెడ్డి . వీరారెడ్డి. రత్నాకర్ రెడ్డి. అల్వాల్ రెడ్డి. కొండల్ రెడ్డి . శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలి

» హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, టీ ఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**
జిల్లాలోని సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు అభివృద్ధి పథంలో కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లోని డీసీసీ బ్యాంక్ లోని ఆడిటోరియంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అతిథిగా టీఎస్ కో ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. సహకార సంఘాలు, సమాఖ్యలు కలిసికట్టుగా ఉన్నప్పుడే సహకార వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వ్యక్తులు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సహకార రంగంలో ఏర్పాటైన అమూల్ విజయ ప్రస్థానం గురించి కలెక్టర్ ప్రస్తావించారు. పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి అమూల్ అనేది ఎంత పెద్ద బ్రాండ్ అనేది అందరికీ తెలుసునని, వర్గీస్ కురియన్ ప్రోత్సాహంతో 250 మంది రైతులతో అమూల్ కో-ఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేసి ప్రారంభించారని పేర్కొన్నారు. ఈరోజు మన దేశం పాల ఉత్పత్తి ఎగుమతిలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. సహకార సొసైటీతోనే ఈ ఘనత లభించిందన్నారు. అమూల్ వార్షిక ఆదాయం సుమారుగా 70 వేల కోట్లకు చేరిందన్నారు. సహకార రంగంలో అమూల్ ప్రముఖంగా నిలిచిందన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు సహకార రంగంతో అగ్రగామిగా నిలిచిన అమూల్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా హనుమకొండ జిల్లాలో ముల్కనూర్ సొసైటీ, రాష్ట్రంలో ఉన్న విజయ డైరీ సహకార రంగంలో విజయవంతంగా సాగుతూ స్థిరంగా నిలబడ్డాయని అన్నారు. ఇదే విజయ పరంపరను సొసైటీలు కొనసాగించాలని ఆకాంక్షించారు. తాను కొత్తగా జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పుడు జిల్లా సమాఖ్య, ఎఫ్ పీ ఓ లతో సమావేశం నిర్వహించి సొసైటీల పనితీరు ఎలా ఉందని, ఎలా సాగుతున్నాయని అడిగినట్లు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తున్నట్లు వారు చెప్పారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న అవసరాల మేరకు సొసైటీలు ఏమేమి చేయవచ్చుననే పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. యువత సృజనాత్మక ఆలోచనలు, మెలకువలను కలిగి ఉంటారని.. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలలో జన బలం, డబ్బులు ఉన్నాయి కాబట్టి యువతను కలుపుకొంటే చాలా ప్రాజెక్టులనూ చేపట్టవచ్చునని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా వినూత్నంగా సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలతో పెట్రోల్ బంకులు సెరికల్చర్ యూనిట్లు, సోలార్ యూనిట్లు పెట్టిస్తున్నట్లు చెప్పారు. క్రియేటివిటీ, ఇన్నోవేషన్ కు హద్దే లేదని అన్నారు. సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలు ఇదే విధంగా ముందుందు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. జిల్లా యంత్రాంగం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు సొసైటీలకు అందజేస్తామన్నారు. 72వ అఖిలభారత సహకార వారోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ.. దేశంలో సహకార వ్యవస్థ విజయవంతంగా సాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో సహకార వ్యవస్థ ఆదర్శంగా సాగుతుందన్నారు. సహకార సంఘాలు, సహకార బ్యాంకులు లాభాలబాటలో పయనిస్తున్నాయని అన్నారు. రైతులు, మహిళలు, యువత, వ్యాపారులకు వరంగల్ డీసీసీబితో పాటు రాష్ట్రంలోని మరో తొమ్మిది డిసీసీ బ్యాంక్ లు రుణాలను అందించి అభివృద్ధి కి కృషి చేస్తుందన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సహకార సంఘాలలో సభ్యత్వాలను ఇచ్చేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు. సహకార రంగాన్ని స్ఫూర్తిగా నిలుపుదామన్నారు. సహకార వ్యవస్థ బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఈ సమావేశంలో సహకార సంఘాల సిఎండి అన్నపూర్ణ మాట్లాడుతూ.. కమర్షియల్ బ్యాంకుల మాదిరిగానే సహకార బ్యాంకులు విజయవంతంగా సేవలు అందించాలన్నారు. దేశ సంపదగా ఉన్న యువతను సహకార సంఘాలలో భాగస్వాములను చేసి సహకార రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. డిసీసీబి సీఈవో వజీర్ సుల్తాన్ మాట్లాడుతూ.. తమ సంస్థల రుణాలతోనే పలు మహిళా సమాఖ్య లు విజయవంతంగా నడుస్తున్నాయని, స్ఫూర్తిగా నిలుస్తున్నాయని అన్నారు. వేరే రుణాలు అవసరం లేదనే మహిళా సమాఖ్యలు ఇక్కడ విజయవంతంగా నడుస్తుండడం చూశానని పేర్కొన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగుతున్న సంఘాలు, వాటి పనితీరును జిల్లా సహకార అధికారి సంజీవ రెడ్డి, సహకార వారోత్సవాల గురించి కెటిసీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్ వివరించారు. పలు మహిళా సమాఖ్యల ప్రతినిధులు ఏవిధంగా విజయవంతంగా సాగుతున్న విధానం గురించి వివరించారు. వివిధ రంగాల్లో కనపరిచిన సహకార సంఘాలు, మహిళా సమాఖ్యలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డిజిఎం చంద్రశేఖర్, హనుమకొండ డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, ఇతర అధికారులతో పాటు వివిధ సహకార సంఘాలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నీట్, జేఈఈ, ఎంసెట్ శిక్షణ ఇవ్వాలి

- జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో స్టైమ్-60 మాదిరిగా ప్రభుత్వ కళాశాలలు, గురుకుల విద్యా సంస్థల్లో నీట్, ఎంసెట్ శిక్షణకు కోచింగ్ ఇచ్చే అంశం పై అధికారులతో కలెక్టర్ సమావేశం
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**
ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను నీట్, జేఈఈ, ఎంసెట్, తదితర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విధంగా కోచింగ్ ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్, సాంఘిక సంక్షేమ, బిసి, మైనారిటీ, గిరిజన సంక్షేమ విద్యాలయాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయే విద్యాసంస్థల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లలో నీట్, జేఈఈ, ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్, విద్యార్థుల ఎంపికకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, సెంటర్ ఆఫ్ ఎక్స్లెలెన్స్ ల్లో టెస్టు లను నిర్వహిస్తున్నారా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలో గిరిజన విద్యార్థులకు స్టైమ్ -60 అనే కార్యక్రమంతో నీట్, ఎంసెట్, జెఈఈ కోచింగ్ ఇస్తున్నారని, ఇదే తరహాలో ప్రభుత్వ జూనియర్, వివిధ గురుకుల జూనియర్ కళాశాలల్లోనూ కోచింగ్ ను నిర్వహించాలన్నారు. ఇందుకు విద్యార్థుల ఎంపికకు సంబంధించి మూడు విడతలుగా పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నీట్, ఎంసెట్,జేఈఈ,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసి జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ, కేజీబీవీ, టిఎస్ఆర్జెసి, మైనారిటీ, మోడల్ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కోచింగ్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, డీటీడబ్ల్యూవో ప్రేమ కళ, బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, వివిధ గురుకులాల ఆర్సిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# బస్సు యజమానులుగా మహిళలు ఆర్థిక శక్తికి చోదకంగా పథకం

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్18**
తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ గ్రామీణ మహిళల సాధికారత కోసం మరో అద్భుతమైన స్కీమ్ ప్రవేశపెట్టింది. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ కింద, మహిళల స్వయం సహాయక బృందాలకు మొత్తం 600 బస్సులు అందించనుంది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు బస్సుల యజమానులుగా మారి, స్థిరమైన ఆదాయాన్ని సంపాదించే అవకాశం లభిస్తుంది. వారిని బస్సులకు యజమానులు చేయడం ద్వారా ఆర్థికాభివృద్ధి కలుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇది మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలనకు కీలకంగా నిలవనుందన్నారు. ఈ స్కీమ్ ప్రకారం, ఒక్కో బస్సు ధర సుమారు రూ.36 లక్షలు. మహిళా బృందాలు రూ.6 లక్షలు ఇన్వెస్ట్ చేస్తాయి. మిగిలిన మొత్తాన్ని కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అందిస్తుంది. బస్సులు మహిళల యాజమాన్యంలో ఉంటాయి. కానీ, ఈ బస్సులను తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ నడిపిస్తుంది. ప్రతి బస్సుకు నెలకు రూ.69,648 చెల్లిస్తుంది. ఇందులో రూ.19,648 ఆపరేషనల్ ఖర్చులకు, మిగిలినది లోన్ తిరిగి చెల్లింపునకు వాడతారు. ఇలా 7 సంవత్సరాలపాటు రిస్క్ లేకుండా స్థిర ఆదాయం లభిస్తుంది. కార్యక్రమం దశలవారీగా అమలవుతోంది. మొదటి దశలో 17 జిల్లాల్లో 151 మహిళా బృందాలు 151 బస్సులు పొందాయి. రెండో దశలో మిగిలిన 449 బస్సులు కొనుగోలు చేస్తారు. ఈ బస్సులు తెలంగాణలో అమలవుతున్న మహాలక్ష్మి స్కీమ్ కింద ఉచిత ప్రయాణాలకు సహాయపడతాయి. గ్రామీణ ప్రాంతాలకు మరిన్ని బస్సులు అందేలా చేస్తాయి. ఇది ప్రైవేట్ బస్సులపై ఆధారపడకుండా, మహిళల యాజమాన్య బస్సులపై ఆధారపడేలా మార్చుతుంది. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా రూ.5 కోట్లు కేటాయించింది.

# రాష్ట్రంలో రైతుల సమస్యలు పట్టించుకోరా..?

» వరంగల్ డిక్లరేషన్ లో ఒక్క హామీ నైనా నెరవేర్చారా..?
» ఏనుమాముల మార్కెట్ సందర్శించిన మాజీ మంత్రి టి. హరీష్ రావు







**తెలుగు వెలుగువరంగల్, నవంబర్ 18**
వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఒక్కహామీనైనా నెరవేర్చిందా? అని బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ప్రశ్నించారు. మంగళవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ని జిల్లా బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పత్తిరైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు నుంచి కాంటా వరకూ అన్నీ సమస్యలేనని విమర్శించారు. సమయానికి ఎరువులు అందవు, కరెంట్ సరిగ్గా రాదు, రైతుబంధు లేదు, రుణమాఫీ చేయరు, బోనస్ ఇవ్వరని, పంటల బీమా ఊసు మొత్తానికే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మేలుకోకపోతే.. తెల్ల బంగారాన్ని తీసుకొచ్చి జూబ్లీహిల్స్ ప్యాలెస్ ముందు పోస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకూ 60 సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎంకు పత్తి రైతుల పరిస్థితిపై కేంద్రానికి విన్నవించే అవకాశం రాలేదా ? అని ప్రశ్నించారు. ఉపఎన్నికలో గెలిచేందుకు విచ్చలవిడిగా డబ్బు పంచిన రేవంత్ రెడ్డి.. రైతులకు కనీస మద్దతుధర అందించలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఎల్1, ఎల్2, ఎల్3 విధానం, కపాస్ యాప్ లో 8-12 శాతం తేమ ఉండాలన్న నిర్ణయాలని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలపై పత్తిరైతులకు అరచేతిలో వైకుంఠం చూపించి.. చేతల్లో నరకం చూపిస్తున్నాయని విమర్శించారు. గత సంవత్సరం మాదిరిగానే 12 క్వింటాల పత్తిని కొని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏనుమాముల మార్కెట్ సందర్శించిన వారిలో ఎమ్మెల్సీ, మాజీ శాసన సభాపతి సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మా రెడ్డి,గండ్ర వెంకట రమణారెడ్డి,డాక్టర్ తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు,బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి, మేడిపల్లి శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

**మొగిలి చర్ల గ్రామంలో పత్తి పంట పరిశీలన**
గీసుగొండ మండలం మొగిలిచెర్ల గ్రామంలో పత్తిపంట పరిశీలనకు మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్ తదితరులు విచ్చేశారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పడుతున్న అవస్థలను,బాధలు తెలుపుతూ మహిళా రైతు అచ్చ శోభ రైతు కూలీలు తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంతరం కరెంట్ సరఫరా ఉండేదని, ఇప్పుడు గంట గంటకూ కరెంట్ పోతున్న దని వారు తెలిపారు.

# వరంగల్ జిల్లాకు జల సంచాయ్-జన్ భాగీదారి అవార్డు

» జాతీయస్థాయిలో విరాజిల్లిన వరంగల్ జిల్లా ఖ్యాతి
» దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు ప్రధమ స్థానం
» న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి సి.ఆర్ పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
» అవార్డు లభించడం పై సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ డా.సత్య శారద



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**
మరోసారి జాతీయ వేదికపై వరంగల్ జిల్లా ఖ్యాతి విరాజిల్లింది. వరంగల్ జిల్లాకు జల అవార్డుల్లో భాగంగా, జల సంచాయి-జన్ భాగీదారి అవార్డు లభించింది. కేంద్ర ప్రభుత్వం జల్ శక్తి అభియాన్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో 2024-2025 సం.కు సంబంధించి "జల సంచాయ్ -జన్ భాగీదారి 1.%ూ%" అవార్డు కు దక్షిణ భారత దేశం లో జల సంరక్షణ కేటగిరి - 2 లో వరంగల్ జిల్లా కు తొలి స్థానం దక్కిన తరుణం లో మంగళ వారం డిల్లీ లోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమం లో కేంద్ర జలశక్తి మంత్రివర్యులు సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అవార్డు స్వీకరించారు. అవార్డు లభించడంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ, జిల్లాకు జలసంచాయ్-జన్ బాగీదారిలో తొలి స్థానం దక్కడంతో పాటు అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అధికారుల సమష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతో ఈ ఘన సాధ్యమైందని స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం తో నీటి సంరక్షణ పనులను జిల్లాలోని ప్రజల భాగస్వామ్యంతో 42,342 ఇంకుడు గుంతలు, 8,013 సేద్యపు కుంటలు, 260 చేప పిల్లల పెంపకం కుంటలు, మట్టి కట్టలు, రాక్ పిల్ డ్యామ్ లు, కాంటూరు కందకాలు రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పనులు, బోరు బావుల పునరుద్ధరణ పనులు, ఫీడర్ కాలువలు, చెక్ డ్యామ్ లు, గ్రామాలలో బోరు బావుల వద్ద వృధా గా పోయే నీటిని భూమిలోకి ఇంకే విధంగా రీఛార్జ్ పిట్ లతో పాటు రైతుల భూములలో డ్రిప్ ఇరిగేషన్, అటవి భూములలో కందకాలు, చిన్న ఊట కుంటలు మొదలైన నీటి సంరక్షణ పనులను చేయడం జరిగిందని ఈ నీటి సంరక్షణ పనుల వలన జిల్లాలో భూగర్భ జలాలు పెరిగాయని, ఇట్టి అవార్డు తో పాటు జిల్లా కు రూ.కోటి రూపాయల నగదు కూడా దక్కిందని అన్నారు.
అవార్డు రావడానికి కృషిచేసిన అధికారులకు, సహకారాన్ని అందించిన ప్రజలందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు స్వీకరించిన వారిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామిరెడ్డి ఉన్నారు.వరంగల్ జిల్లాకు జల సంచాయ్- జన భాగీదారి అవార్డు లభించడంపై అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన అవార్డు రావడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మిల్లెట్స్ తో చేసిన తినుబండారాల స్టాల్ ను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 18**
ఐడిఓసి కార్యాలయంలో చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహిస్తున్న మహిళలు ఏర్పాటు చేసిన మిల్లెట్ తో చేసిన తినుబండారాల స్టాల్ ను మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాలతో మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగుతున్న తీరును ఎంపీ ప్రశంసించారు. మహిళలు తయారు చేస్తున్న ఆరోగ్యకరమైన మిల్లెట్ ఉత్పత్తులను మరింతగా ప్రోత్సహించేందుకు అవసరమైన




సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మిల్లెట్ యూనిట్ కార్యకలాపాలు, మహిళల తయారీ నైపుణ్యం, మార్కెటింగ్ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇలాంటి యూనిట్లు కీలక పాత్ర పోషిస్తాయని, జిల్లా స్థాయిలో మిల్లెట్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ నెలకొనేలా మార్కెటింగ్ సౌకర్యం కల్పనకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి కాటారం సబ్ కలెక్టర్ మహేంద్ర డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, డిఆర్డీఓ బాలకృష్ణ, జిల్లా అధికారులుచెల్పూర్ మిల్లెట్ యూనిట్ నిర్వహణ మహిళలు రజిత, స్రవంతి

# మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

» గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 123కోట్లతో చేప పిల్లల పంపిణీ
» మొట్ట మొదటి సారి గోదావరి జలాలతో నవాబ్ రిజర్వాయర్ మత్తడి
» నియోజకవర్గంలోని ముదిరాజ్ లు, గంగపుత్రలు చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా బలపడాలి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 18**

మత్స్య కారుల జీవితాల్లో ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచడమే.. ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం లింగాల ఘనపూర్ మండలం నవాబ్ రిజర్వాయర్, రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ లలో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేశారు. అంతకు ముందు నవాబ్ పేటలోని కోదండ రామస్వామి ఆలయాన్ని సందర్శించి రాములవారిని వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 1 కోటి 3 లక్షల ప్రతిపాదనల పురోగతి పై ఆలయ ఈవో తో చర్చించారు. కోదండరామస్వామి ఆలయానికి పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ప్రాజెక్టు కింద అత్యధిక రిజర్వాయర్లు ఉన్నాయని వాటిల్లో చేపల పెంపకానికి అనువుగా ఉంటాయని ఈ అవకాశాలను మత్స్య సహకార సంఘాలు, మాదిరాజ్, గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మత్స్య కారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి, వారి ఆర్థిక స్థితిని మెరుగు పర్చాలనే ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా రూ. 123 కోట్లతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తోందని అన్నారు. ఒకప్పుడు ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి చేపలు వచ్చేవని, కానీ ఇప్పుడు మనమే ఇతర రాష్ట్రాలకు చేపలు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చేప పిల్లలను స్థానిక ముదిరాజ్, గంగపుత్ర, మత్స్య సహకార సంఘాల సభ్యులే పెంపకాన్ని చేపట్టాలని కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల నష్టపోతారని సూచించారు. సంఘంలోని సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా అధిక లాభాలను పొందుతారని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల కాలువల నిర్మాణం, మారమ్మత్తుల ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు వెళ్తున్నాయని అన్నారు. మరి ముఖ్యంగా నవాబ్ పేట రిజర్వాయర్ మొట్ట మెదటిసారి గోదావరి జలాలతో మత్తడి పోయడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నియోజకవర్గంలో గోదావరి జలల ద్వారా పంటల దిగుబడి కూడా పెరిగిందని అన్నారు. లింగాల ఘనపూర్ మండలంలోని రైతులకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అలాగే నవాబ్ పేట మత్స్య సహకార సంఘానికి కమ్యూనిటీ హాల్, ప్రధాన రహదారి నుండి రిజర్వాయర్ వరకు సిసి రోడ్డు పనులకు 15 రోజులలో మంజూరు ఇస్తానని వెల్లడించారు. అశ్వరావుపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు స్వంతంగా చేపలు పట్టి అమ్ముకోవాలని కాంట్రాక్టర్ కి ఇవ్వడం వల్ల సంఘ సభ్యులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని సూచించారు. నియోజకవర్గం లోని ఘనపూర్, ధర్మసాగర్ మాదిరిగా సహకార సంఘం సభ్యులే చేపలు పట్టి అమ్మడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చని అన్నారు. అశ్వరావుపల్లి గ్రామానికి అన్ని వైపులా బిటీ రోడ్లు మంజూరు అయ్యాయాని తెలిపారు. రూ. 12 కోట్లతో రఘునాథపల్లి, వెల్డి, అశ్వరావుపల్లి, గిద్దబండ తండా నుండి తాటికొండ వరకు బిటీ రోడ్డు మంజూరు అయిందని, అలాగే మండలంలోని అన్ని తాండలను కలుపుతూ.. రూ. 13 కోట్లతో బిటీ రోడ్డు మంజూరు అయిందని ఈ రోడ్లన్నింటిని వేసవిలోపు పూర్తి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో, నాపై ఉన్న గౌరవంతో అత్యధికంగా రూ. 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆ పనులన్నీ కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో ఉన్న పాలకులు ఏ రకమైన అభివృద్ధి చేశారో ప్రజలు గమనించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాల అభివృద్ధికి పాటుపడే వారినే గెలిపించాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఇప్పటికే చాలా నష్టపోయమని, ఆ నష్టాన్ని నేను పూడ్చే ప్రయత్నం చేస్తున్నాని అందుకు మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో, డిఎఫ్ఓ, ఇతర అధికారులు, ఆయా మాడలాల నాయకులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన ఉత్సవాలను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య







**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**

యువజన ఉత్సవాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నాయకత్వ గుణాలను వెలికి తీయడంలో దోహద పడతాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఇల్లంద క్లబ్ లో జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలసి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. యువత వివిధ పోటీల్లో పాల్గొని జిల్లా ప్రతిభను ఢిల్లీ స్థాయికి తీసుకువెళ్లడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. జాతీయ యువజనోత్సవం సందర్భంగా యువత తమలోని ప్రతిభను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. యువత స్వామి వివేకానంద ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు యువతులు చేసిన జానపద నృత్యాలు అలరింపజేశాయి. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ, అవగాహనపై ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి రఘు, ఇతర అధికారులు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**

లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం దాదాపుగా పూర్తి కావడంతో ఇంటి యజమానిని అభినందించి, రూ. 5 వేల రూపాయలను బహుమానంగా అందజేశారు. ఎమ్మెల్యే వెంట ఆర్డీవో, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

» హనుమకొండ కేడీసీలో సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 18**

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహబరీష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు. అలాగే డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దడానికి భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను యువతకు చేయించారు. అనంతరం కలెక్టర్ గారు జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించడం జరిగింది.

ఐక్యత పాదయాత్ర కేడీసీ కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పోలీస్ కమిషనరేట్ మీదుగా అంబేద్కర్ సర్కిల్, కాళోజి కూడలి, ఏకశిలా పార్క్, బాలసముద్రం, హనుమకొండ బస్ స్టేషన్ మార్గం నుండి తిరిగి కేడిసి కాలేజ్ గ్రౌండ్స్ కు చేరింది.

ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్, కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కాకతీయ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్, కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్స్వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ ఇస్తారి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అప్పయ్య, ప్రభుత్వం చే నామినేట్ అయిన మెంబర్స్ జయంత్ లాల్, సాంద్ర మధు, తీగల భరత్, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సిసి నుండి 10 టి, 4 ఎయిర్, 1 సి టి ఆర్, 8%% బెటాలియన్స్, అలాగే మెప్మా మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 2000 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలక్ నుమా కాళీ ఆలయంలో బజరంగ్ సేన ప్రత్యేక పూజలు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 18**



కార్తీకమాసం సందర్భంగా బజరంగ్ సేన ఆధ్వర్యంలో మంగళవారం ఫలక్ నుమా కాళీ మందిర్ లో బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు, సేన ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని కాళీమాతను పూజించినట్లు ఆయన తెలిపారు. పవిత్ర కార్తీకమాసంలో రాష్ట్రం మరింత పురోభివృద్ధిని సాధించాలని, కులాలు, మతాల మధ్య ఐక్యత పెరగాలని, భక్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో కిరణ్ రావు, నీలేష్, దీక్షిత, తదితరులు పాల్గొన్నారు.

## నిండుగర్భిణి మృతి తట్టుకోలేక భర్త ఆత్మహత్య

### – శోకసంద్రంలో కుటుంబం

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబరు18**

సంతానం కలగాలని ఐవీఎఫ్ చికిత్స తీసుకుని, కవల పిల్లల కోసం ఆనందంగా ఎదురుచూస్తున్న ఆ దంపతుల జీవితం, కొద్ది గంటల్లోనే విషాదాంతమైంది. కడుపులోనే కవలలు కన్నుమూయడంతో ఆ షాక్‌కు తట్టుకోలేక నిండు గర్భిణి అయిన భార్య కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయింది. అయితే ప్రేమగా చూసుకున్న భార్య, కలలుగన్న కవలలు కనుమరుగు కావడంతో ముత్యాల విజయ్ అనే యువకుడి గుండె పగిలిపోయింది. శోకసంద్రంలో మునిగిన ఆ భర్త తన జీవితం ఇక శూన్యమని భావించి, శంషాబాద్‌లోని తమ ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడిన హృదయ విదారక ఘటన ఆ ప్రాంతాన్ని కన్నీటిలో ముంచేసింది. బెంగళూరుకు చెందిన ముత్యాల విజయ్ (40), అతని భార్య శ్రావ్య (35) ఏడాదిన్నర కిందట శంషాబాద్‌కు వలస వచ్చి స్థిరపడ్డారు. విజయ్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తున్నాడు. సంతానం లేని ఈ దంపతులు ఐవీఎఫ్ చికిత్స తీసుకోవడంతో భార్య గర్భం దాల్చారు. అందులోనూ కవలలు పెరుగుతున్నారని తెలియడంతో వారి ఆనందానికి అవధులు లేవు. దాదాపు ఎనిమిది నెలల గర్భిణి అయిన శ్రావ్యతో ఆ ఇల్లు సంతోషంతో నిండిపోయింది. కవలల రాక కోసం ఇద్దరూ ఎన్నో ప్రణాళికలు వేసుకున్నారు. అయితే, 16వ తేదీ రాత్రి, శ్రావ్యకు అకస్మాత్తుగా కడుపు నొప్పి మొదలైంది. కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే అత్తాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు చెప్పిన విషయం ఆ దంపతులకు పిడుగుపాటు లాంటిది. గర్భంలో పెరుగుతున్న కవలలు ఇద్దరూ మృతి చెందారని వైద్యులు ధృవీకరించారు. ఈ వార్త తెలుసుకుని తట్టుకోలేక శ్రావ్య అక్కడే స్పృహ కోల్పోయింది. మెరుగైన వైద్యం కోసం ఆమెను గుడిమల్కాపూర్‌లోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

అయితే చికిత్స పొందుతూనే శ్రావ్య తుదిశ్వాస విడిచింది. ప్రేమగా చూసుకున్న భార్య,

## హైదరాబాద్‌లో మరోమారు ఐటి దాడులు

» పాస్తాహౌజ్, షాగ్ హౌజ్, మెహిఫిల్ హోటల్ లో అక్రమాలు
» ప్రముఖ హోటల్ యజమానుల ఇళ్లల్లో సోదాలు

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబరు18**

నగరంలో మరోసారి ఐటీ దాడులు కలకలం రేపింది. ప్రముఖ హోటళ్ల చైర్మన్‌లు, డైరెక్టర్ ఇళ్లలో సోదాలు చేపట్టారు. హైద్రాబాద్ కేంద్రంగా నడుస్తున్న హోటల్స్ బిజినెస్‌పై ఐటీ సోదాలు నిర్వహించారు. మొత్తం 30 చోట్ల ఏకకాలంలో ఇన్కమ్ టాక్స్ అధికారులు సోదాలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగ్ హౌస్, మేహిఫెల్ హోటల్లో యజమానుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. పిస్తా హౌస్, షాగౌస్ , మేహిఫెల్ హోటల్స్ ప్రతి ఏటా వందల కోట్లు వ్యాపారం చేస్తున్నాయి. ఈ హోటల్స్ ప్రధాన కార్యాలయంలో ఐటీ అధికారుల తనిఖీలు కొనసాగాయి. రాజేంద్రనగర్‌లోని పిస్తా హౌస్ ఓనర్ మహమ్మద్ మజీద్, మహమ్మద్ ముస్తాన్ ఇళ్లల్లో ఐటీ అధికారులు సోదాలు చేసారు. ఈ క్రమంలో రికార్డుల్లో చూపిన

ఆదాయం, నిజమైన ఆదాయం మధ్య వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. హవాలా, నకిలీ లావాదేవులు, అనుమానాస్పద ట్రాన్సాక్షన్ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్యాక్స్ చెల్లింపులో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. పిస్తా హౌస్ ఓనర్ మజీద్ నివాసంలో ఆరు బృందాలు సోదాలు జరుపుతున్నాయి. పిస్తా హౌస్‌లో పనిచేసే వర్కర్ల ఇళ్లల్లోనూ, వర్కర్లకు కల్పించిన వసతి నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. వారికి సంబంధించిన ఫోన్లు, కంప్యూటర్లను ఐటీ అధికారులు చెక్ చేశారు. ఫోన్లలో, కంప్యూటర్లో ఉన్న డేటాను ఐటీ శాఖకు సంబంధించిన హ్యాకర్లు విశ్లేషిస్తున్నారు. అయితే పిస్తా హౌస్ అకౌంటెంట్ మాత్రం అందుబాటులోకి రాని పరిస్థితి. బినామీల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణల నేపథ్యంలో వర్కర్ల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. సోదాల్లో కీలకమైన డాక్యుమెంట్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కంప్యూటర్ కి సంబంధించిన హార్డ్ డిస్కులు, కీలక పత్రాన్ని సీజ్ చేశారు. అంతే కాకుండా వర్కర్ల నుంచి ఐటీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. కాగా.. సుమారు 600 మంది పైగా ఐటీ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు జరిపారు.